# జనవాహిని

ఎడిటర్: పెద్ది సౌమ్య పబ్లిషర్ : తెలంగాణ మంగళవారం 07-5-2024 సంపుటి :1 సంచిక :11 పేజీలు : 8 వెల : 5-00


## సోనాక్షితో ఇంటిమేట్ సీన్స్ .అందుకే సిగ్గుపడ్డాను: 'హీరామండీ' నటుడు



8లో

## కలెక్టర్లను అనవసరంగా వేధించొద్దు

– ఇసుక అక్రమ మైనింగ్ కేసులో ఈడీకి సుప్రీంకోర్టు స్పష్టీకరణ



2లో

## బీజేపీ, బీఆఎస్ రాష్ట్రానికి చేసిందేమీ లేదు

- బోనకల్ రోడ్ షోలో మంత్రి పొంగులేటి
-దేశ సంపద ప్రజలకు చెందాలనేదే రాహుల్ నినాదం: భట్టి
-ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్



2లో

# కేసీఆర్‌ను తిడితే తెలంగాణను తిట్టినట్టే

కాంగ్రెస్ మోసం.. నాలుగు నెలలకే తెలంగాణ ఆగం
గ్యారెంటీలు అమలైన గ్రామాల్లో మేం ఓట్లు అడగం
అమలుకాని గ్రామాల్లో హస్తం పార్టీ ఓట్లు అడగొద్దు
కేసీఆర్ దెబ్బకు రైతుబంధు, పంటనష్టం పైసలిస్తున్నరు
రాష్ట్రంలో హీట్ వేవ్.. బీఆర్ఎస్ వేవ్ నడుస్తున్నయ్
రేవంత్ ఐదు అంటే.. రాహుల్ ఆరు అంటుండు
కాంగ్రెస్‌కు రేవంత్‌తో అపాయం పొంచి ఉన్నది





గజ్వేల్, నర్సాపూర్, మే 6: **జనవాహిని**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను తిడితే, తెలంగాణను తిట్టినట్టేనని మాజీమంత్రి హరీశ్‌రావు అన్నారు. సోమవారం మెదక్ జిల్లా నర్సాపూర్‌లో మీడియాతో, బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా సిద్దిపేట జిల్లా ములుగు, కుకునూర్‌పల్లి, కొండపాకలో రోడ్‌షోల్లో పాల్గొని మాట్లాడారు. 'తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌ను తిట్టడం రేవంత్‌రెడ్డికి మంచిదా? కేసీఆర్ వయసెంత? నీ వయసెంత? కేసీఆర్ లేకుంటే నువ్వు సీఎం అయ్యేవాడివా? ఆంధ్రా నాయకుల అడుగులకు మడుగులు ఒత్తే నువ్వు బీఆర్ఎస్‌ను విమర్శించటమా?' అని రేవంత్‌పై ధ్వజమెత్తారు. మెదక్ జిల్లా కీర్తిని ఆకాశానికి ఎత్తిన కేసీఆర్‌ను తిట్టడం సరికాదని, పరిపాలనా సౌలభ్యం కోసం కొత్త జిల్లాలను కేసీఆర్ ఏర్పాటు చేస్తే, ఆ జిల్లాలను రద్దు చేస్తామనటం ఎంతవరకు సమంజసం? అని ప్రశ్నించారు. జిల్లాల రద్దును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

- మిగతా 2లో పేజీలో

# ఉరుములు, మెరుపులతో

## ఈ జిల్లాల్లో వర్షాలు..

**జనవాహిని,** తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే సూచనలున్నాయని పేర్కొంది. తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే సూచనలున్నాయని పేర్కొంది. సోమవారం నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, హన్మకొండ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, వికారాబాద్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. మంగళవారం ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.



# కవితను అందుకే అరెస్ట్ చేశారు

## మోడీ, రేవంత్ సర్కారుపై కేసీఆర్ తీవ్ర విమర్శలు

నిజామాబాద్**జనవాహిని** కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలపై విమర్శలు ఎక్కుపెట్టారు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్. బీఆర్ఎస్ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నిజామాబాద్‌లో బస్సు యాత్ర నిర్వహించారు. ఇందూరు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. కేంద్రంలోని మోడీ పాలన వల్ల తెలంగాణకు ఏమైనా మేలు జరిగిందా? అని కేసీఆర్ ప్రశ్నించారు. ఈ పదేళ్ల కాలంలో మోడీ 150 నినాదాలు చెప్పారని, మోడీ ఇచ్చిన నినాదాల్లో ఒక్కటైనా నిజమైందా? అని



నిలదీశారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అని మోడీ అంటే.. దేశం సత్యనాశ్ అయ్యిందని ఆరోపించారు. మోడీ అచ్చే దిన్ అంటే, రైతులు చచ్చేదిన్ వచ్చిందని విమర్శించారు. లోక్సభ ఎన్నికలు 2024 నియోజకవర్గాలు ఎ అభ్యర్థులు ఎ ఎన్నికల తేదీలు కర్ణాటకలో ఎన్నికలు జరిగే నియోజకవర్గాలు ఇవే: రంగంలో స్టార్ హీరో భార్య, బొమ్మైకర్ణాటకలో ఎన్నికలు జరిగే నియోజకవర్గాలు

## మోదీజీ.. ఇది కుటుంబ పాలనా కాదా?..

### ఓటమిని అంగీకరించిన కాంగ్రెస్



2లో

- దేశంలో ఎన్డీయే కూటమిదే విజయం

-రాజమండ్రి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

# చంద్రబాబు మోసపూరిత మాటలకు ఓట్లు వేయకండి

రూపాయలు అందజేస్తామని రైతు భరోసా కింద 13500 నుంచి 16,000 వరకు పెంపు చేసి రైతు కుటుంబాలకు అందజేస్తామన్నారు జగనన్న అమ్మఒడి కింద 15000 నుంచి 17వేలకు పెంచామని పిల్లలకు బడికి పంపే తల్లులకు వచ్చే ఐదేళ్లలో 85 వేల రూపాయలు అందిస్తామని అదేవిధంగా వైఎస్ఆర్ చేయూత గతంలో 18750 నుండి ఇప్పుడు 30 వేల రూపాయలు అందజేస్తామన్నారు వైఎస్ఆర్ కాపు నేస్తం వైఎస్ఆర్ ఆసరా వైఎస్ఆర్ బీసీ నేస్తం పెన్షన్ కానుక 3000 నుండి 3500 వరకు పెంచుకుంటూ పోతామన్నారు పెంచిన పెన్షన్ 2028లో 250 రూపాయలు 2029 లో 250 రూపాయలు కలిపి 3500 లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు ఎంపీ అభ్యర్థులను 25 మందిని ఎమ్మెల్యే అభ్యర్థులను 175 మందిని ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జగన్మోహన్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు సిద్ధం సభకు రేపల్లె నియోజకవర్గం నుండి వైఎస్ఆర్సిపి శ్రేణులు అత్యధిక సంఖ్యలో సభకు హాజరు కావడంతో రేపల్లె పట్టణం వైసీపీ జెండాలతో నినాదాలతో హోరెత్తింది ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెలికాప్టర్ దిగిన ముఖ్యమంత్రి బస్సు బస్సులో కూర్చుని ఓటర్లకు అభివాదం చేస్తూ కొనసాగింది అనంతరం జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు రానున్న ఎన్నికలలో ఎంపీ బాపట్ల ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్ ను రేపల్లె అసెంబ్లీ అభ్యర్థి ఈపూరు గణేష్ ను ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను సీఎం అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా



వైఎస్ఆర్సిపి అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు బుడా చైర్మన్ దేవినేని మల్లికార్జున రావు రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సిపి పార్టీ ఎన్నికల పరిశీలకుడు గాదే మధుసూదన్ రెడ్డి యువజన నాయకులు మోపిదేవి రాజీవ్ నిజాంపట్నం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ మోపిదేవి హరినాధ బాబు రేపల్లె పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు నియోజకవర్గ లోని ఆయా మండలాల ఎంపీపీలు ఎంపీటీసీలు సర్పంచ్లు మున్సిపల్ కౌన్సిలర్లు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## బీజేపీ, బీఆఎస్ రాష్ట్రానికి చేసిందేమీ లేదు

బోనకల్:పదేళ్లుగా దేశాన్ని పాలించిన బీజేపీ కేంద్ర ప్రభుత్వం, మొన్నటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం మన తెలంగాణకు చేసింది ఏమీ లేదని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం మధిర నియోజకవర్గం పరిధి బోనకల్ లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డితో కలిసి రోడ్ షో నిర్వహించి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. కేంద్రం గాడిద గుడ్డు మాత్రమే ఇచ్చిందని ఎద్దేవా చేశారు. మతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతూ.. మోదీ అందరినీ ముంచారని అన్నారు. ఇప్పటికే రెండు సార్లు అధికారంలో ఉండి.. అన్నీ నిర్వీర్యం చేశారని, ఈసారి తిరిగి అధికారంలోకి వస్తే రాజ్యాంగ వ్యవస్థనే దెబ్బతీస్తారని తెలిపారు. రిజర్వేషన్లు ఎత్తివేసి నిరంకుశంగా వ్యవహరిస్తారని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే ప్రజాస్వామ్యం బతుకుతుందని, అందరూ హస్తం గుర్తుపై ఓటెయ్యాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డికి భారీ మెజారిటీ అందించాలని కోరారు.

మాది పేదల ప్రభుత్వం: భట్టి

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం అందేలా పరిపాలన సాగుతోందని, ముమ్మాటికీ తమది పేదల ప్రభుత్వమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ప్రజలకు లబ్ధి కలిగేలా తమ విధానాలు ఉంటున్నాయనీ చెప్పారు. బీజేపీ దేశ సంపదను దోచుకుంటో%శీ%దని తెలిపారు. నల్లధనం రప్పించి ప్రతి ఒక్కరి ఖాతాలో డబ్బులు జమ చేస్తామన్న ప్రధాని.. ఇంతవరకు ఎందుకు ఆచరణలో చూపలేదని ప్రశ్నించారు. గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం మరిచిందన్నారు. తమ పాలనలో 65 లక్షల మందికి రైతుబంధు వేశామని చెప్పారు. కేసీఆర్ దద్దమ్మలు, సన్నాసులు.. అంటూ పెద్ద పదాలను ఉపయోగిస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని చెప్పారు.

## కవితను అందుకే అరెస్ట్ చేశారు

(మొదటి పేజి (తరువాయి)

ఇవే: రంగంలో స్టార్ హీరో భార్య, బొమ్మై దేశంలో రైతుల ఆదాయం రెట్టింపు కాకపోగా, సాగు ఖర్చులు రెట్టింపు అయ్యాయని కేసీఆర్ ఆరోపించారు. నిజామాబాద్ ఎంపీ అరవింద్ గురించి అందరికి తెలిసిందేనని కేసీఆర్ మండిపడ్డారు. పసుపు బోర్డు పెడతానంటూ బాండ్ పేపర్ ఇచ్చి ఇంతవరకు ఏర్పాటు చేయలేదన్నారు. బీజేపీకి 400 సీట్లనేది ఉత్తమాటలేనని చెప్పుకొచ్చారు. మోడీ పాలనను ప్రశ్నించాను, అందుకే తన బిడ్డ కవితను జైలులో పెట్టారని కేసీఆర్ చెప్పుకొచ్చారు. అయినప్పటికీ తన గళాన్ని ఆపేదిలేదని స్పష్టం చేశారు. మరోవైపు, కాంగ్రెస్‌పైనా విమర్శలు గుప్పించారు. అడ్డగోలు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని కేసీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో నిజాంసాగర్ ప్రాజెక్టును ఎడారి చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో కరెంటు కోతలు లేవని, రేవంత్ రాగానే కోతలు మొదలయ్యాయన్నారు. వరి పంటకు రూ. 500 బోనస్ బోగస్ అయ్యిందన్నారు. ఐదు నెలల పాలనలో స్కాలర్‌షిప్‌లు, కేసీఆర్ కిట్లు, సీఎంఆర్ఎఫ్‌లు ఆపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేనేత కార్మికుల ఆత్మహత్యలు మొదలయ్యాయని విమర్శించారు.

## మోదీజీ.. ఇది కుటుంబ పాలనా కాదా?.. ఓటమిని అంగీకరించిన కాంగ్రెస్

హైదరాబాద్, మే 6 : దేశంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న అన్ని రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమే విజయం సాధిస్తుందని, కాంగ్రెస్ ఇప్పటికే ఓటమిని అంగీకరించిందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఎద్దేవా చేశారు. ఎన్డీయే కూటమి తరుపున ప్రధాని మోదీ రాజమండ్రిలోని వేమగిరిలో భారీ బహిరంగసభలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. మే 13న ఏపీ రాజకీయాల్లో సరికొత్త అధ్యాయం మొదలవుతుందని చెప్పారు. వైసీపీ పాలనలో ఏపీ అప్పుల్లో కూరుకుపోయిందని విమర్శించారు. ఐదేళ్లలో ఏపీలో ఇసుక మాఫియా, లికర్ మాఫియా నడుస్తుందని ఆరోపించారు. వైసీపీకి ఆర్థిక క్రమశిక్షణ లేదన్నారు. మూడు రాజధానులు ఏర్పాటు చేస్తామన్న వైసీపీ.. ఐదేళ్లలో ఒక రాజధాని కూడా ఏర్పాటు చేయలేదని తప్పుబట్టారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏపీ అభివృద్ధి అనే పట్టాలపై పరిగెత్తిందన్న మోదీ.. వైసీపీ హయాంలో ఏపీలో అభివృద్ధి పట్టాలు తప్పిందని విమర్శించారు.

## వంగా గీతను ఓడిరచడం ఎవరి వల్లా కాదు



పిఠాపురం, సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీతా విశ్వనాథ్ ప్రచారంలో భాగంగా క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బిషప్ జాన్ బెన్నీ లింగం పాల్గొన్నారు. అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి, ఆయన మాట్లాడారు. పవన్ కళ్యాణ్ భీమవరం, గాజువాక ప్రజలకు సమాధానం చెప్పాల్సి ఉందని, రెండు చోట్ల ఓడిపోయిన పవన్ కళ్యాణ్ ఇంతవరకు వాళ్ళ దగ్గరికి వెళ్ళలేదు పట్టించుకోలేదని విమర్శించారు. ఈ రోజున పిఠాపురంలో ఏదో ఉద్ధరించడానికి వచ్చాడని, లోకేష్ నా అమ్మను తిడతారా అంటూ పూనకం వచ్చిన వాళ్ళలాగా ఊగిపోయాడు. వాళ్ళను మోకాళ్ళ మీద కూర్చో పెడతాను అన్నాడు. కానీ ఈ రోజున పవన్ కళ్యాణ్ వెళ్లి వాళ్ళ కాళ్ళ దగ్గర కూర్చున్నాడన్నారు. ఈరోజు చంద్రబాబు నాయుడు కాళ్ల దగ్గర కూర్చున్నాడంటే దేన్ని ఆశించికూర్చున్నాడని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని, నరేంద్ర మోడి పాచిపోయిన లడ్డు ఇస్తాడా... ఓయ్ నరేంద్ర మోడీ అంటూ నటన ప్రదర్శించిన ఈ పవన్ కళ్యాణ్ దేన్ని ఆశించి ఈ రోజున బిజెపితో జతకట్టాడో సమాధానం చెప్పాలన్నారు. మోడీ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ చంద్రబాబు నాయుడుకి ఒక ఏటీఎం కార్డులాగా ఉంది అన్నాడు. ఈ విషయంపై మోడీ సమాధానం చెప్పాలి చంద్రబాబు నాయుడు ఎంత దోచుకున్నాడో వాటి వివరాలు బయటపెట్టాలన్నారు. చంద్రబాబు మీద విరుచుకుపడ్డ మోడీ ఈరోజున చంద్రబాబు నాయుడుతో ఎందుకు జత కట్టాడో ప్రజలకు చెప్పాలి అన్నారు. నల్లధనాన్ని బయటకు తీసుకొస్తా, ప్రతి వారి అకౌంట్లో రూ.15 లక్షల రూపాయలు జమ చేస్తా అని మాయ మాటలు చెప్పిన నరేంద్ర మోడీ, ఈ రోజున ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సమాధానం చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## లక్ష కాదు.. లక్షా ఇరవై వేల మెజార్టీతో పవన్ గెలుస్తారు

### పిఠాపురం ప్రచార కమిటీ డి.కె.చ్కైతన్య ఆదికేశవులు



పిఠాపురం, : పిఠాపురం ప్రచార కమిటీ, చిత్తూరు జిల్లా మహిళా నాయకురాలు డి.కె.చ్కైతన్య ఆదికేశవులు సోమవారం జనసేన పార్టీ తరపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ఇప్పటి వరకూ జనసేన అధినేత, పిఠాపురం ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పవన్ కళ్యాణ్‌కు లక్ష మెజారిటీ వస్తుందని ఆశించామని, కానీ నేడు మేమంతా ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో ఓటర్ల స్వచ్ఛందంగా తమ మద్దతూ తెలుపుతూ...

పవన్ కళ్యాణ్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని తెలియజేస్తు న్నారన్నారు. తొలుత శ్రీ ఉమా కుక్కుటేశ్వర స్వామి ఆలయాన్ని ఆమె దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె పోలీస్ స్టేషన్ సెంటర్, నూకలమ్మతల్లి గుడి వీధి, గోల్డ్ మార్కెట్, కోటగుమ్మం సెంటర్ మీదుగా కూరగాయాల మార్కెట్ వరకూ ప్రతీ ఒక్కరికి జనసేన పార్టీ కరపత్రాలను పంపిణీ చేస్తూ, ఎమ్మెల్యే అభ్యర్థి బ్యాలెట్ నెంబరు 4, ఎంపీ అభ్యర్థి బ్యాలెట్ నెంబరు 9పై తమ అమూల్యమైన రెండు ఓట్లు వేయాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట జాతీయ కాపు నాయకుడు మురళీ కృష్ణ, జనసేన వీరమహిళలు బొలిశెట్టి వెంకట లక్ష్మీ, ముప్పన రత్నం, మేడిశెట్టి నాగమణి, అధిక సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

## కలెక్టర్లను అనవసరంగా వేధించొద్దు

న్యూఢిల్లీ: తమిళనాడులో అక్రమ మైనింగ్ కేసులో జిల్లా కలెక్టర్లను అనవసరంగా వేధించొద్దని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ)కు సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. దర్యాప్తు పేరుతో కలెక్టర్లను ఈడీ కార్యాలయంలోనే రాత్రి 8.30 వరకు కూర్చోబెడుతున్నారని రాష్ట్రప్రభుత్వం ఫిర్యాదు చేసిన నేపథ్యంలో కోర్టు ఈ ఆదేశాలు జారీచేసింది. ఈ కేసులో ఐదుగురు కలెక్టర్లను ఏప్రిల్ 25లోగా హాజరుకావాలని గతంలో సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ మేరకు వారు ఈడీ ముందు హాజరయ్యారని ప్రభుత్వ తరఫు న్యాయవాది కపిల్ సిబల్ కోర్టుకు తెలిపారు. ఈ సందర్భంగా ఈడీ తరఫు న్యాయవాది మాట్లాడుతూ.. వారు ఈడీ ముందు హాజరయ్యారని, అయితే ఎలాంటి డాక్యుమెంట్లు కానీ, వివరాలు కానీ ఈడీకి అందజేయలేదని చెప్పారు. దీనికి సిబల్ స్పందిస్తూ.. ఈడీ సమన్లలో కోరిన వాటిని అందించినట్టు స్పష్టంచేశారు. ఏయే డాక్యుమెంట్లు ఇవ్వలేదో స్పష్టం చేయాలని ఈడీని ఈ సందర్భంగా ధర్మాసనం ఆదేశించింది. అనంతరం సిబల్ మాట్లాడుతూ.. కలెక్టర్లు 11 గంటలకు ఈడీకి ఆఫీసుకు వచ్చారని, వారిని రాత్రి 8.30 వరకు కార్యాలయంలోనే కూర్చోబెట్టారని పేర్కొన్నారు. దీనిపై కోర్టు స్పందిస్తూ కలెక్టర్లను అనవసరంగా వేధించొద్దని ఈడీకి స్పష్టంచేసింది. తదుపరి విచారణను జూలైకి వాయిదా వేసింది.

## నేడు ఖమ్మానికి విక్టరీ వెంకటేష్ రాక

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఖమ్మం : సినీ హీరో విక్టరీ వెంకటేష్ నేటి మంగళ వారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటిం చనున్నారు. ఈ మేరకు టూర్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తుంబూరు దయాకర్ రెడ్డి సోవ ువారం ఓ ప్రకటనలో తెలిపారు. పార్లమెం ట్ ఎన్నికల్లో భాగంగా ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న రామసహాయం రఘు రాం రెడ్డి కి వెంకటేష్ వియ్యంకుడు కావడంతో ఆయన గెలుపు కోసం ప్రచారం చేసేందుకు వస్తున్నట్లు తెలిపారు. అనంతరం రాత్రి 8గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం క్లబ్ లో జరిగే పుర ప్రముఖుల సమ్మేళనంలో పాల్గొంటారని తెలిపారు. కావున ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వెంకటేష్ అభిమానులు అధిక సంఖ్యలో హాజరై వెంకటేష్ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

### కేసీఆర్‌ను తిడితే తెలంగాణను తిట్టినట్టే: హరీశ్‌రావు

రైతులకు రైతుబంధు ఇస్తావా? చస్తావా? అని కేసీఆర్ బస్ వేసుకొని తిరుగుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దెబ్బకు ఇప్పుడు రైతుబంధు వేస్తున్నరని, పంట నష్టం ఇస్తున్నరని వెల్లడించారు. రాష్ట్రంలో ప్రస్తుతం రెండు వేవ్‌లు నడుస్తున్నాయని, ఒకటి హీట్ వేవ్ కాగా.. మరోటి బీఆర్ఎస్ వేవ్ అని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ విజయం ఖాయమైపోయిందని ధీమా వ్యక్తం చేశారు. మట్టి పనికైనా, ఇంటి పనికైనా మనోడు ఉండాలని, అందుకు మనకు కేసీఆర్ రక్ష అని అన్నారు.

## నేడు బీసీ రాజాధికార సమితి, రాజ్యాంగ రక్షణ, రిజర్వేషన్ల పరిరక్షణ అంశాలపై రౌండ్ టేబుల్ సమావేశం

బిసి రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్



హైదరాబాద్ (: నేటి ఉదయం 11గంటల నుండి 2గంటల వరకు ప్రాణహిత హాల్ నందు తెలంగాణ టూరిజం ప్లాజా, బేగంపేట పూలే ప్రజా భవన్ ప్రక్కన,

బీసీ రాజ్యాధికార సమితి ,రాజ్యాంగ రక్షణ – రిజర్వేషన్ల పరిరక్షణ" అనే అంశంపై అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి రాజ్యాంగ నిపుణులు, అన్ని రాజకీయ పార్టీలు, మేధావులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, ఉద్యమకారులు, మపి సంఘాల నాయకులు పాల్గొనున్నట్లు, ఈ సమావేశంలో అస్తవ్యస్త కొనసాగుతున్న ప్రస్తుత రిజర్వేషన్ వ్యవస్థ వలన బీసీ, ఎస్సీ, ఎస్టీలకు జరుగుతున్న నష్టాన్ని సంఖ్యాపరంగా వివరిస్తున్నట్లు బిసి రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

ముఖ్య అతిధులు గా

కొండా సురేఖ తెలంగాణ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, తెలంగాణ మంత్రివర్యులు అనిల్ కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు వన్నాల శ్రీ రాములు, మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాపోలు ఆనందభాస్కర్, మాజీ పార్లమెంటు సభ్యులు జస్టిస్ చంద్ర కుమార్, రాజ్యాంగ నిపుణులు ప్రొ. కోదండరామ్, టీజేయెస్ అధ్యక్షులు ప్రొఫెసర్ హరగోపాల్ , సామాజికవేత్త పాశం యాదగిరి,ప్రముఖ జర్నలిస్టు తెలంగాణ విఠల్ తదితరులు పాల్గొననున్నట్లు తెలిపారు.

# మతోన్మాద బిజెపిని ఓడిద్దాం.. కాంగ్రెస్అభ్యర్థి రంజిత్ రెడ్డి నిబలపరుద్దాం

జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి మే 06 బషీరాబాద్ :18వ లోక్ సభ ఎన్నికల్లో మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని %జూవీ% ఆధ్వర్యంలో బషీరాబాద్ మంతటి గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఈ పది సంవత్సరాలలో దేశంలో బిజెపి పరిపాలనలో అభివృద్ధి చెందింది ఏం లేదని కేవలం బడా కార్పొరేట్ సంస్థల జేబులు నింపడం తప్ప పేద ,బడుగు ,బలహీన వర్గాలకు కార్మిక, కర్షకులకు చేసిందేమీ లేదని దేశంలో ఉన్న సంపద మొత్తం బడా పెట్టుబడిదారులకు దోచిపెట్టడం తప్ప దేశ అభివృద్ధికి చేసేది ఏమీ లేదని తెలియజేయడం జరిగింది. రోజురోజుకు దళితుల పైన దాడులు, ప్రశ్నించే గొంతుకల పైన అక్రమ కేసులు బనాయిస్తూ, మానవ హక్కులను కాలరాస్తున్న పరిస్థితి నేడు దేశంలో నెలకొన్నదని తెలియజేయడం జరిగింది. ఇప్పటికే ఆదివాసుల పైన తీవ్రమైన దాడులు చేస్తూ వన సంపదను మొత్తం కార్పొరేట్లకు దోచి పెట్టాలని హింసకాండ చేస్తుందని తెలియజేయడం జరిగింది. మళ్లీ ఈ మతోన్మాద బీజేపీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చేస్తామంటూ ఇప్పటికే సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న విషయాన్ని బుద్ధి జీవులు మేధావులు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు ,ప్రజలు ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఈ బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించాలని ఇండియా కూటమినీ గెలిపించాలని , ఇప్పటికే రైతుల పైన దాడులు కార్మిక ,కర్షకుల చట్టాలను మారుస్తూ వారి హక్కులను కాలరాస్తున్న ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఇప్పటికైనా ప్రజలందరూ మేలుకొని భారత రాజ్యాంగాన్ని, మానవ హక్కులను, కార్మిక, కర్షక, పేద బడుగు బలహీన వర్గాల హక్కులను కాపాడుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, బుగ్గప్ప, బషీరాబాద్ మండల నాయకులు సురేష్, రాములు,మానేప్ప,తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి,బి ఆర్ ఎస్ పార్టీ లు రెండు ఒక్కటే.

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి మే 06చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గారికి మద్దతుగా ఈ రోజు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గారు బషీరాబాద్ మండలంలోని రెడ్డి ఘనపూర్, మంతట్టి,కంసాన్ పల్లి,పర్వత్ పల్లి, మర్పల్లి,నీలాపల్లి- జలాల్ పూర్ తో పాటు మండలం లో పలు గ్రామాలలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గారు ఎన్నికల ప్రచారం నిర్వహించాడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గారు మాట్లాడుతూ మూడు నెలల క్రితం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులను మీరందరూ ఓడించి ఇంట్లో కుర్చోపెట్టిన , రాష్ట్రం లో అధికారం లేకపోయిన కేంద్రంలో బిజెపి పార్టీ తో కుమ్మకై మళ్ళీ గ్రామాలలోకి ఓట్లు అడగటానికి వస్తున్నారని ,వారి దగ్గర అధికారమే లేనప్పుడు ప్రజలకు ఏం విధంగా మంచి చేస్తుందని మీరందరూ ఆలోచించాలని అన్నారు. ముదిరాజ్, బిసి సామాజిక వర్గం తో ఓట్లు అడుగుతున్న బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో పదేళ్లు ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ బి.సిలకు ఏం చేసిందో చెప్పాలని అన్నారు..అధికారంలోకి వచ్చిన మూడు నెల్లలోనే రాష్ట్రంలో ఎన్నో మార్పులు వచ్చాయనీ అన్నారు.

# మీడియా సమావేశం

### తండాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం



జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి మే 06

బషీరాబాద్ మండల ఎన్నికల ప్రచారం లో నీళ్ళపల్లి గ్రామంలో పత్రిక సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గారు మరియ ఆర్ టి ఐ మాజీ కమీషనర్ డా. గూగులోత్ శంకర్ నాయక్ గారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గంలో సూమరు 120 నుంచి 130 గిరిజన తండాలు ఉన్నాయని ఏ తండా లో చూసిన కాంగ్రెస్ పార్టీ చూసేన అభివృద్ధి కనిపిస్తుందని ఏ తండా లో చూసిన గిరిజన సోదరులందరు కాంగ్రెస్ పార్టీ కి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని అన్నారు.

వివిధ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించి గిరిజన సోదరుల అభివృద్ధి కీ పాటుపడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.ఈ ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలిస్తే దళితులకు , గిరిజనులకు తీవ్రమైన నష్టం జరుగుతుందని, బడుగు బలహీన వర్గాలకు మంచి జరగాలంటే కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ రావాలని అన్నారు.

## 'జెసిబి డ్రైవర్ కి న్యాయం చేసిన"-బిఆర్ఎస్ కేవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...

పటాన్చెరు( జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)బొల్లారం మున్సిపల్ పరిధిలోని బొల్లారంలో ఇండస్ట్రీ ఏరియాలో జెసిబి ఓనర్ రవి దగ్గర, సతీష్ అనే కార్మికుడు డ్రైవర్ గ గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది... సతీష్ ని ఓనర్ రవి జెసిబి డ్రైవర్ గ తీసివేయడం జరిగింది... సతీష్ కు గత సంవత్సరం నవంబర్, డిసెంబర్ రెండు నెలల వేత్తనం 60/-వేల రూపాయలు రావాల్సి ఉండగా ఇవ్వకుండా దుర్భాషలాడి డ్రైవర్ ని బెదిరించి పంపించేవాడు అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవి సింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ సతీష్ కు జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత



వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన జెసిబి ఓనర్ రవి దగ్గరికి వెళ్లి డ్రైవర్ కు రావలసిన గత సంవత్సరం నవంబర్,డిసెంబర్ రెండు నెలల వేత్తనం గురించి మాట్లాడి, డ్రైవర్ సతీష్ కి మొత్తం 60/-వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... డ్రైవర్ సతీష్, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు..

## దేశానికి నరేంద్రమోడీ పాలనే శ్రీరామ రక్ష



రామ గుండం కార్పొరేషన్ లక్ష్మీ నగర్(జనవహిని ప్రతినిధి మల్లేష్) భారతీయ జనతా పార్టీ రామగుండం కార్పొరేషన్ లక్ష్మినగర్ మండల్ అధ్యక్షులు కోడూరి రమేష్ ఆధ్వర్యములో 38వ డివిజన్ లొ మరోసారి మోడీ ప్రధాని కావాలని చెప్పి గడప గడప ప్రచార కార్యక్రమం నిర్వహిస్తు పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా గోమాస శ్రీనివాస్ ని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఈ కార్యక్రమానికి రామగుండం నియోజకవర్గ కన్వీనర్ కందుల సంధ్య రాణి విచేయగా తను మాట్లాడుతూ దేశానికీ నరేంద్రమోడీ పాలనే శ్రీ రామ రక్ష అని అయోధ్య రామ నిర్మాణం ,370అర్తికల్,స్మశానవాటికలు, మరుగుదొడ్ల నిర్మాణాలు,పారిశుధ్యం, ఎల్ ఈ డీ బల్బులు,ఉచితంగా జన్ ధన్ ఖాతాలు, ఉచిత గ్యాస్ కనెక్షన్ లు, ఎరువుల సబ్సిడి ,ఉచిత కరోనా వ్యాక్సిన్ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో విజయ వంతమైన పథకాలు ప్రతి పౌరినికి అందె విధంగా ఆయన కార్యక్రమాలు వున్నాయి కనుక మరోసారి మోడీని అత్యధిక మెజార్టితో గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల్ ఇంచార్జి ముకిరి రాజు,కొండపర్తి సంజీవ్,కోట మల్లేష్,గోవర్ధన్ ,శివ,అప కవిత,ఉమ, యోగి,శ్రవణ్ మరియు కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు

## కట్టే కోత మిషన్ ప్రారంభోత్సవం చేసిన నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూలు జిల్లా (మరికల్ గ్రామం న్యూస్ ప్రతినిధి జంగయ్య) ౧-బీనాగర్ కర్నూల్ మరికల్ గ్రామంలో కట్టే కోత మిషన్ ప్రారంభించిన నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచకుల్లా రాజేష్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మండల స్థాయి నాయకులు డి వెంకట్రాంరెడ్డి శ్రీనివాస్ బహదూర్ దానం బాలరాజ్ మరకలు పార్టీ ప్రెసిడెంట్ సిద్దోటం నర్సింలు మర్పల్లి శ్రీనివాస్ రెడ్డి జ్ఞాప బుచ్చిరెడ్డి మరికంటి శ్రీనివాస్ రెడ్డి మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ యువకులు ముందుకు వచ్చి వ్యాపార అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు మరియు యువకులు వ్యాపారంలో ఎదుగుటకు కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు

## మెదక్ బి ఆర్ ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా కెసిఆర్ రోడ్ షో



పటాన్చెరు( జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్) బిఆర్ఎస్ పార్టీ మెదక్ లోక్ సభ అభ్యర్థి శ్రీ వెంకటరామిరెడ్డి కి మద్దతుగా..ఈ నెల 8వ తేది సాయంత్రం 6:00కి పటాన్చెరు పట్టణంలో నిర్వహించ తలపెట్టిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్ షో కార్యక్రమం పై నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, ముఖ్యులతో సమావేశమైన రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలు, డివిజన్లు, మున్సిపాలిటీల నుండి పెద్ద ఎత్తున ప్రజలు, కార్యకర్తలు రోడ్ షో కార్యక్రమానికి హాజరయ్యేలా చూడాలని ఆయన సూచించారు. ఇందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించు కోవాలని అన్నారు. ప్రతిరోజు గడపగడపకు వెళ్లి పార్టీ ప్రచారాన్ని విస్తృతం చేయాలని కోరారు.హాజరైన పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జిన్నారం మండలంలో జోరుగా బి ఆర్ స్ విస్తృతస్థాయి ప్రచారం



జిన్నారం మండలం (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)
ఈరోజు జిన్నారం మండలం అండూర్ గ్రామాలలో బి ఆర్ స్ పార్టీ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి కి మద్దతుగా ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించిన జిల్లా పరిషత్ వైస్ చేర్మెన్ ప్రభాకర్ ఈ సందర్బంగా ఉపాధి హామీ లో పనిచేస్తున్న వారితో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆచరణ లేని హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చింది కెసిఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు కావాలంటే తప్పకుండా అండూర్ గ్రామం ప్రజలు కారు గుర్తుకు ఓటు వేయాలి అని అయన తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన కొడకంచి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలం



పటాన్చెరు (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)
సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండల పరిధిలోని కొడకంచి గ్రామ మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు శ్రీశైలం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. సోమవారం పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. శ్రీశైలం చేరికతో జిన్నారం మండలంలో బిఆర్ఎస్ పార్టీకి మరింత బలం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ శివ రాజ్, తదితరులు హాజరయ్యారు.

## ఇంటింటి ప్రచారంలో బీజేపీ కార్యకర్తలు



జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి మే 06
బషీరాబాద్ మండలంలోని జీవన్గి గ్రామములో యువకులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుకు తమ వంతు బాధ్యతగా ఇంటింటికీ తిరిగి కేంద్రం నుండి వచ్చే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఇప్పటికే కేంద్రం ఉచిత రేషన్ బియ్యం, పీఎం కిసాన్ లో భాగంగా సంవత్సరానికి 6000 లు చొప్పున మూడు విడుతలుగా 2000 వెయ్యిల రూపాయలను బీజేపీ ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేస్తుంది. ఎన్ఆర్ఈజిఎస్,సోలార్ పవర్ ప్రాజెక్ట్, ఆయుష్మన్ భారత్,ముద్ర లోన్ మొదలగు పథకాలను ప్రజలకు అందిస్తుంది మళ్ళీ ఈ పథకాలన్నీ ప్రజలకు అందాలంటే బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు
.ఈ కార్యక్రమంలో సంగీత రెడ్డి, చామకూర మల్లికార్జున్,కయ్యం వెంకట్ రెడ్డి, జీవన్గి బషీరాబాద్ మండల బీజేవైఎం యువ మోచ్చ అధ్యక్షుడు నాదిర్గ శ్రీనివాస్, ఓబీసీ మోచ్చ జిల్లా కార్యదర్శి తలారి నవీన్ కుమార్, బాకారం రవి,మధు,ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు టిఆర్ఎస్ పార్టీ ప్రచారం



జనవాహిని న్యూస్ (ప్రతినిధి) మే 06 మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని చిన్నయపల్లి గ్రావ ఃపంచాయతీలో గడపగడపకు టిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు తమ ఓటు కారు గుర్తుపై వేయాలని ప్రతి ఒక్కరిని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మన దేశంలో స్వచ్ఛమైన పాలన రావాలంటే టీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గెలవాలని అందుకు అందరం ఏకమై కారు గుర్తుపై ఓటు వేయాలని కోరుకుంటున్న గ్రామ మాజీ సర్పంచ్ బి మధులత గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య మరియు గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కేశవులు. ఆంజనేయులు బాలరాజ్ బి. ఆంజనేయులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# పార్లమెంట్ స్థాయిలో మహిళా సమ్మేళనం



గోదావరిఖని:జనవాహిని ప్రతినిధి :-
బిజెపి పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ గారిని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరుతూ పెద్దపల్లి పార్లమెంట్ మహిళ మోర్చా కన్వీనర్ శ్రీమతి సోమారపు లావణ్య గారి ఆధ్వర్యంలో పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి మహిళా శక్తి సమ్మేళనం స్థానిక గోదావరిఖని మార్కెండేయ కాలనీ లోని బృందావన్ గార్డెన్స్ లో నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులు గ పార్టీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ గారు ,రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షు రాలు శ్రీమతి శిల్పారెడ్డి గారు,మహిళా మోర్చా ప్రభారీ శ్రీమతి నళిని గారు ,జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి గారు ,సీనియర్ నాయకురాలు
బలమూరి వనిత గారు మరియు పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుండి బిజెపి మహిళా నాయకురాళ్లు ,కార్యకర్తలు ,బిజెపి మహిళా అభిమానులు 1500 మందికి పైగా పాల్గొన్నారు .ఈ సంద ర్భంగా సోమరపు లావణ్య మాట్లాడుతూ దేశంలోని నరేంద్ర మోడీ గారు ప్రభుత్వం ఇంతవరకు మహిళలకు ప్రవేశపెట్టిన పథకాలను వాటికి కేటాయించిన నిధులను సవివరంగా వివరించడం జరిగింది.దేశంలో మరోసారి మోడీ ప్రభుత్వం ఏర్పడడానికి మన వంతుగా పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ గారినీ పెద్దపెల్లి పార్లమెంట్ పరిధిలోని మహిళా లోకం అత్యధిక మెజారిటీతో గెలిపించి మోడీ గారికి బహుమతిగా ఇవ్వాలని కోరడం జరిగింది.ముఖ్యఅతిథిగా విచ్చేసిన శిల్పారెడ్డి గారు మాట్లాడుతూ చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించిన భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇవ్వాలని రాబోయే ప్రతి ఎన్నికలలో మహిళల కేటాయించిన అన్ని స్థానాలు భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.పార్టీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ఈ దేశం లో అత్యధిక మహిళా ఆదరణ ఉన్న ,మహి ళలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్న ఏకైక పార్టీ బిజెపి అని కాబట్టి మహిళలు తన అభ్యర్థిత్వాన్ని బలపరచి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు .ఈ కార్యక్రమం లో మహిళా మోర్చా జనరల్ సెక్రటరీ విజయభావాని ,జెడ్పిటిసి సంధ్యారాణి ,రేణుక ,స్వరూప ,సుల పద్మ మౌనిక ,కృష్ణవేణి ,శ్రీవాణి ,గోమాస గీత ,భారతి ,కమల ,వాణిశ్రీ, శ్వేత తదితరులు పాల్గొన్నారు .

## బీజేపీ పార్టీలో చేరిన ఎల్కతుర్తి మండలంలోని వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచులు,ఎంపీటీసీ , వార్డు మెంబర్లు





(జనవహిణిబ్యూరో భానుబాబు)భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు గౌరవ శ్రీ బండి సంజయ్ అన్న గారి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరిన మండలం లోని తాజా మాజీ సర్పంచులుచక్రం తిప్పిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి అరెపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బూర్గుల రామారావు,ఎల్కతుర్తి గ్రామ మాజీ సర్పంచి నిరంజన్ రెడ్డి, చింతలపల్లి గ్రామ మాజీ సర్పంచి కుడుతాడి అనిత-రాజు,గోపాలపూర్ గ్రామ మాజీ సర్పంచ్ భాస్కర్ రావు,పెంచికలపేట గ్రామ మాజీ సర్పంచ్ సమాల జమునా-సురేష్ రెడ్డి,తిమ్మాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ చిట్టిబాబు,వల్భాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ అంబాల మమత-ప్రతాప్,గుంటూరుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సూదిరెడ్డి అశోక్,దామెరా గ్రామ మాజీ ఎంపీటీసీ కొమ్మిడి లచ్చిరెడ్డి,అరెకుల సంగం జిల్లా కార్యదర్శి అంబిరు శ్రీనివాస్,దామేర గ్రామ %దీ=ా% యూత్ అద్యక్షుడు సంగ రమేష్ యాదవ్,దామేర గ్రామ మాజీ వార్డు సభ్యులు అవుల రాజు, తదితరులు పార్టీలో చేరినారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపు రెడ్డి సురేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ భారస పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని,కాంగ్రెస్ ఇచ్చిన హామీలను మార్చిందని మోడి నాయకత్వాన్ని బలపర్చేందుకు ఎంతో మంది సిద్ధంగా వున్నారని,రానున్న ఎంపీ ఎన్నికలలో బండి సంజయ్ కుమార్ గారిని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అన్నారుఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు ఇనుగాల పెద్దిరెడ్డి,రాష్ట కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి,నియోజకవర్గ కన్వీనర్ లక్ష్మారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కుడుతాడి చిరంజీవి, నాయకులు జనగాణి కిష్టయ్య,పల్లెపాటీ మధుకర్, చిదురాల వెంకటేష్,ఆరేపల్లి వినోద్,మంతూర్తి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ నిధులలో భారీగా అవినీతి అక్రమాలు



జిల్లా పంచాయతీ అధికారికి, కలెక్టర్కు ఫిర్యాదుజనవాహిని న్యూస్ (ప్రతినిధి) మే %శీ6%మహబూబ్నగర్ జిల్లా అడ్డాకుల మండలం బలీదుపల్లి గ్రామంలో 2013 నుండి 2019 వరకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులకు సంబంధించిన ఖర్చులు మరియు వాటి సంబంధించిన మంజూరు చేసిన బిల్లులలో అభివృద్ధి కార్యక్రమంలో భారీగా అవినీతి అక్రమాలు చోటుచేసుకున్నాయని విచారణ జరిపి వారిపై చట్టరిత చర్య తీసుకోవాలని ,,నిధులు రికవరీ చేయాలని ఈరోజు మహబూబ్నగర్ జిల్లా పంచాయతీ అధికారికి,, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్టు బలిదుపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ తెలిపారు.

## మహమ్మదాబాద్ లో కాంగ్రెస్ పార్టీ ముమ్మర ప్రచారం



.జనవాహిని న్యూస్ ప్రతినిధి మే 05
మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీ చేవెళ్ల రంజిత్ రెడ్డి కి మద్దతుగా మహమ్మదాబాద్ లో ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాల గురించి వివరిస్తూ మళ్లీ ఇప్పుడు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అనుకున్నటువంటి ఆర%బ%గ్యారెంటీలు పక్క అమలు చేస్తామని ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి పథకాలన్నీ అందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మంచి ఆలోచనలు చేస్తుంది గిరిజనులకు ఆదివాసులకు బలుగు బలహీన వర్గా లకు కాంగ్రెస్ ప్రభుత్వం వారికి సంబంధించిన అన్ని కార్యక్రమాలు ఐదు లక్షల ఇందిరమ్మ ఇండ్లు కూడా కట్టించడం జరుగుతుందని మనం అందరం కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుపై ఓటు వేసి రంజిత్ రెడ్డి ని గెలిపించుకోవాలని గ్రామంలోని ప్రతి మనిషికి వివరించారు ఈ కార్యక్రమంలో స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేఎం నారాయణ మండల జనరల్ సెక్రెటరీ విష్ణువర్ధన్ రెడ్డి మాజీ డిసిసిబి చైర్మన్ కమతం విష్ణువర్ధన్ రెడ్డి వివిధ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ను కలిసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేతలు



పటాన్చెరు (జనవాహిని న్యూస్ ప్రతినిధి (శ్రీనివాస్) ఈరోజుఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ మరియు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారి నివాసానికి విచ్చేసిన సందర్భంగా వారికి మర్యాదపూర్వకంగా స్వాగతం పలుకుతూ సన్మానించిన శ్రీనివాస్ గౌడ్ మెదక్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పటాన్చెరు నియోజకవర్గ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడు కు పటాన్చెరులో భారీ మెజార్టీ పై దిశ నిర్దేశం నిర్ణయించడం జరిగింది ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొని వారికి గణ స్వాగతం పలికారు

## జర్నలిస్టులు..! జరా ఆరోగ్యం జాగ్రత్త...!



(జనవహిణి బ్యూరో భానుబాబు) రాజకీయాల్లో ఎవరి స్వార్థం వారిదే...! - వారికి ప్రచారం కావాలి - ఓట్లు కావాలి - పాత్రికేయుల జీవితాలపై వారికి పట్టింపు లేదు -మీ కుటుంబ సభ్యుల కోసం ఆలోచించాలని వైద్యుల సలహాలుఎన్నికల సందర్భంగా జర్నలిస్ట్ లకు ఆదాయం ఏమి వచ్చిందో తెలియదు కానీ వడ దెబ్బకు మాత్రం చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రెస్ మీట్లు పెట్టే నేతలు ఎసి కార్లలో తిరుగుతారు. వాళ్ళ మీటింగ్ లకు హాజరయ్యే జర్నలిస్ట్ లు మాత్రం ఎండల్లో తిరుగుతున్నారు. నాయకులు పెట్టే సభలు, మీడియా సమావేశాల కోసం ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ వార్తలు కవర్ చేస్తున్నారు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడుఎప్పుడు ఆకలేస్తే అప్పుడు తినండి, ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు ఎండకు బయటికి వెళ్లేటప్పుడు తప్పనిసరిగానెత్తిన టోపీ తప్పక ధరించాలివిపరీతమైన ఎండ వేడి నేపథ్యంలో ఉదయం 11 గంటల లోపు ముగిసేలా మీడియా సమావేశాలు ఏర్పాటు చేస్తే శ్రేయస్కరం. ఆయా పార్టీల నాయకులు, పోటీ చేసే అభ్యర్థులు ఆ దిశగా ఆలోచన చేయాలని ఇప్పటికే రాష్ట్రంలో వడదెబ్బ తగిలిన జర్నలిస్టులు ఎక్కువగానే ఉన్నారు కాబట్టి ఎండలో తిరిగే జర్నలిస్టులు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహిస్తే బాగుంటుందని వైద్యులు సూచిస్తున్నారు

# హుస్నాబాద్ లోని బిఎల్ఆర్ కన్వెన్షన్ లో హుస్నాబాద్ నియోజకవర్గంలో ముఖ్య కార్యకర్తలతో వివిధ మండలాల వారీగా వేరు వేరుగా సమావేశాలు...

(జనవహిణి బ్యూరో భానుబాబు)

సమావేశంలో పాల్గొన్న మండల అధ్యక్షులు, గ్రామ శాఖల అధ్యక్షులు , క్లస్టర్ ఇంఛార్జి లు బూత్ ,ఇంచార్జి లు , ఇతర ముఖ్య నేతలు..ఎన్నికలకు 6 రోజులు మాత్రమే సమయం ఉండడంతో ప్రతి బూత్ లో మెజారిటీ సాధించడానికి కార్యకర్తలకు దిశా నిర్దేశం..ఈ ఆరు రోజులు ప్రతి ఒక్కరూ కష్టపడాలనీ సూచన..ఇప్పుడు గెలిస్తేనే మీకు సర్పంచ్ , ఎంపీటీసీ ,జడ్పీటిసి లకు గెలవడానికి అవకాశం ఉంటుందని సూచన..ప్రతి బూత్ లో మెజారిటీ సాధించాలని టార్గెట్ పెట్టుకొని పని చేయాలని సూచన..మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో వివిధ మండలాల్లో బూత్ ల వారీగా తక్కువ ఓట్లు వచ్చిన బూత్ లపై ప్రత్యేక ఫోకస్..అన్ని 100 శాతం బూత్ లలో మెజారిటీ లక్ష్యంగా పని చేయాలని సూచన..

5 బూత్ లకు ఒక క్లస్టర్ ఏర్పాటు..బూత్ లు ,క్లస్టర్ లు ,గ్రామ శాఖలు,మండలాల వారీగా పని విభజన ..ప్రతి ఓటు కీలకంగా ఉన్నందున ఓటరు ను పోలింగ్ కేంద్రానికి తీసుకొచ్చే విధంగా ప్రణాళిక..కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అమలు చేస్తున్న గ్యారంటీ స్కీమ్స్ నీ ప్రజల్లో విస్తృతంగా డోర్ టూ డోర్ తీసుకెళ్ళేలా ప్రణాళిక..కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలు ,గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అమలు చేయని హామీలు .. దేశంలో ప్రస్తుతం ఉన్న



పరిస్థితులు..దేశంలో ఇండియా కూటమి కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు అవసరాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన..బూత్ లలో మంచి మెజారిటీ తెచ్చుకున్న వారికే రాజకీయంగా పదవుల్లో ప్రాధాన్యత , అభివృద్ధి పనుల్లో ప్రాధాన్యత కల్పిస్తామని హామీ..మంత్రి పొన్నం ప్రభాకర్ గారు2004 – 14 మధ్య ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశామని ఇప్పుడు కూడా ప్రతి హామీ అమలు చేస్తామని ప్రజలకు వివరించాలి. .. నాలుగు నెలల్లోనే హామీలు అమలు కావడంలేదని మన మీద దాడి చేస్తున్నారు..మనం అమలు చేస్తున్న స్కీమ్స్ ప్రజల్లోకి తీసుకుపోవాలి.10 లక్షల ఆరోగ్య శ్రీ అమలు చేస్తున్నాం..హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎవరి ఎలాంటి ఆరోగ్య సమస్య వచ్చిన చూసుకోవడానికి ప్రత్యేకంగా ఒక వ్యక్తిని నియమించాం..ఆర్టీసీ లో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తున్నాం..మండలంలో ప్రతి గ్రామనికి బస్సు వచ్చేలా చేస్తాం..500 రూపాయలకి గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం..మనం ముందు 920 చెల్లిస్తే తరువాత 500 మన ఖాతాలో పడుతాయి..ఎవరికైనా గ్యాస్ సిలిండర్ రాకపోతే ఇప్పించే బాధ్యత మాది అని గ్రామలలోకి వెళ్లి చెప్పాలి..200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.. ఇది అందరికి ఉపయోగపడుతుంది... దీనిని ప్రజల్లో విశృత ప్రచారం కల్పించాలి..కొత్త రేషన్ కార్డులు ఇస్తాం. .కొత్త పెన్షన్లు ఇస్తాం.. ఎన్నికలు పూర్తికగానే అమలు చేస్తాం..ఇప్పుడున్న పెన్షన్ లను 4000లకు పెంచుతాం..నియోజకవర్గనికి 3500 ఇల్లు మంజూరు చేస్తున్నాం. . ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షలు ఇస్తాంముఖ్య మంత్రి గారు చెబుతున్న విధంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తాం. వరికి 500 బోనస్ ఇస్తాంబీజేపీ 10 ఏళ్ళ అధికారంలో ఉండి ఏం చేశారని ఊర్లలో అడగాలి..ప్రశ్నించాలి..ప్రతి ఖాతాలో 15 లక్షలు వేస్తామన్నారు..ఎంతమందికి వచ్చాయి...? అని అడగాలి..

2 కోట్ల ఉద్యోగాలు అన్నారుపార్లమెంట్ సాక్షిగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ ను అవమానపరిచే విధంగా తల్లిని చంపి బిడ్డను తీసుకుపోయరని మాట్లాడారు..



హైదారాబాద్ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో గారి, మంత్రి పొన్నం ప్రభాకర్. ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరిన హుస్నాబాద్ బీజేపీ ఇంచార్జ్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి , ఇతర ముఖ్య నేతలు జూబ్లీహిల్స్ నివాసంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.చేరికల కార్యక్రమంలో పాల్గొన్న ఏఐసిసి ఇంఛార్జి సెక్రటరీ రోహిత్ చౌదరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ తదితరులు..

## కరీంనగర్ ఎంపీ గా వెలిచాల రాజేందర్ రావును గెలిపించాలి

– మండల అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి



జనవహిణి: చిగురుమామిడి మండల ప్రతినిధి మే04 లోక్ సభ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సుందరగిరి గ్రామంలో గడప గడపకు విస్తృత స్థాయి ప్రచారం చేశారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి సూచన మేరకు సుందరగిరి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎనగందుల లక్ష్మణ్ తో పాటు గ్రామ నాయకులు,యువతులు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేపట్టిన ప్రజాపాలన పథకాలు ప్రజలకు వివరించారు,దేశంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల మల్లికార్జున్,గందె రాజయ్య,పత్తెం రవి,ఆవుల నారాయణ,కాంగ్రెస్ నాయకులు,యువతులు మహిళలు పాల్గొన్నారు

## ప్రజాస్వామ్యంలో ఓటుకు విశేష ప్రాధాన్యం

ప్రధాని మోదీ ప్రజాస్వామ్యంలో ఓటుకు విశేష ప్రాధాన్యం ఉందని ప్రధాని మోదీ



అహ్మదాబాద్: ప్రజాస్వామ్యంలో ఓటుకు విశేష ప్రాధాన్యం ఉందని ప్రధాని మోదీ అన్నారు. దేశ ప్రజలు పెద్ద సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. కొత్త రికార్డు సృష్టించాలని చెప్పారు. అందరి భాగస్వామ్యంతోనే ప్రజాస్వామ్యం మరింత పటిష్ఠమవుతుందని వెల్లడించారు. లోక్‌సభ ఎన్నికల మూడో విడుత పోలింగ్ సందర్భంగా గాంధీనగర్ లోక్‌సభ పరిధిలోని అహ్మదాబాద్‌లో ఉన్న నిషాన్ హైస్కూల్‌లో ప్రధాని మోదీ తన ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ఎండల్లో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకుంటున్నారని చెప్పారు. ఎన్నికల వేళ ప్రజలు తమ ఆరోగ్యంపై దృష్టిపెట్టాలని సూచించారు. వీలైనంత ఎక్కువ నీళ్లు తాగితే ఆరోగ్యం బాగుంటుందని చెప్పారు. సమయంతో పోటీపడుతూ మీడియా మిత్రులు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన నాయకులు

హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ ,చిగురు మామిడి , అక్కన్నపేట మండలాలోని వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు నేతలు..



(జనవహిణి బ్యూరో భానుబాబు)

మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన తాజా మాజీ సర్పంచ్ సుద్దాల ప్రవీణ్ , పిట్టల రజిత – శ్రీనివాస్, సముద్రాల ఎంపిటిసి పూల బాలయ్య,పన్నాల శ్యాం సుందర్ రెడ్డి బిఆర్ఎస్ జిల్లా నాయకులు చిటుమల్ల శ్రీనివాస్ మాజీ సింగిల్ విండో చైర్మన్ , ముప్పెడ దేవేందర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ ,గొల్లపల్లి అరుణ బిఆర్ఎస్ మండల మహిళా ప్రధాన కార్యదర్శి, కంది వేణు, మ్యకాల రాజేందర్ , చాడ వేణుమాధవ్ రెడ్డి రైతు బందు సమితి మాజీ కోఆర్డినేటర్ తో పాటు దాదాపు 200 మందికి పైగా వివిధ పార్టీల నేతలు ,కార్యకర్తలు..కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి పొన్నం ప్రభాకర్...

# ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ



నవాహిని న్యూస్ (ప్రతినిధి )మే 06 మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల పరిధిలోగల షేక్ పల్లి గ్రామపంచాయతీలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ముమ్మర ప్రచారం రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉన్నంతవరకు ఎవరికీ కూడా అన్యాయం జరగదని ముఖ్యంగా గిరిజనుల ఆదివాసులకు మాత్రం అన్ని పథకాల ద్వారా వారు లబ్ధి పొందే విధంగా గత 60 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ వారికి సేవలు చేస్తూ వచ్చింది కాబట్టి మనం 10 సంవత్సరాల పాటు చాలా నష్టపోయామని ఇప్పుడు ఉన్న మన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కాబట్టి ప్రతి ఒక్కరికి ఆర%బ%గ్యారంటీల పథకాలను తప్పకుండా అందిస్తామని రాష్ట్రంలోని కాక ఇప్పుడు చేతు గుర్తుపై ఓటేసి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి అయిన డాక్టర్ రంజిత్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపిస్తే దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీ వస్తుంది కావున పార్టీ ద్వారా మనకు ఎన్నో కార్యక్రమాలు పథకాలు లభిస్తాయని కులమత పార్టీని పారదూలాలని మండల మాజీ ఎంపీపీ శాంతి రంజ అన్నారు ఇట్టి కార్యక్రమంలో పెద్దలు కమతం శ్రీనివాసరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే యం నారాయణ కమతం విష్ణువర్ధన్ రెడ్డి మహమ్మదాబాద్ మాజీ సర్పంచ్ రామ్ లాల్ షేక్ పల్లి మాజీ సర్పంచ్ చంప బాయ్ మోసిన్ భాష వార్డు సభ్యులు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బీజేపీ నేత కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



జనవహిణి: చిగురుమామిడి మండల ప్రతినిధి మే04 చిగురుమామిడి మండలంలో వివిధ గ్రామాల్లో మృతుల కుటుంబాలకు బీజేపీ నేత రాంగోపాల్ రెడ్డి పరామర్శించారు. మండల వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి, ఇందుర్తి గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త పుల్లూరు రాజు మరియు రామంచ గ్రామానికి చెందిన బిజెపి మండల కార్యదర్శి కంటే శ్రీనివాస్ గార్ల కుటుంబాలలో వారి వారి కుటుంబ సభ్యులు ఇటీవల మృతి చెందగా వారిని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పరామర్శించారు. వారి వెంట బీజేపీ ఎన్నికల కోఆర్డినేటర్ అమరాగని ప్రదీప్ కుమార్, మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్,బీజేపీ మండల ఉపాధ్యక్షులు పెందోట రఘునాథ చారి,సీతరంపూర్ బూత్ అధ్యక్షులు శ్యమకుర చంద్రశేఖర్,కందుకూరి సత్యనారాయణ,సదా మాధవ రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీఎమ్మెల్యే సతీష్ కుమార్







హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం.. దామెర గ్రామంలో సాతూరి. శంకర్ గారి తండ్రి, చింతల పల్లి గ్రామంలో వలిపాష తండ్రి పక్కిర్ మహమ్మద్ లొల్లెటీరమేష్ గోపాల్ పూర్ గ్రామంలో బుర్ర రాజేష్ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని ఈరోజు వారి కుటుంబ సభ్యులను మాజీ శాసన సభ్యులు శ్రీ వొడితల సతీష్ కుమార్ పరామర్శించడం జరిగింది.అనంతరం వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు,వారి ఆత్మ కి శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు వారి వెంట ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు వారి వెంట ఉన్నారు

సంపాదకీయం

# ఓటుకు రైట్‌రైట్

ఎన్నికల నేపథ్యంలో నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు వేసవి టూర్ గేర్లను మార్చుతున్నారు. స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ఇచ్చిన తరుణంలో పిల్లలతో కలిసి వారికి నచ్చిన ప్రదేశాలకు తీసుకెళ్లేందుకు ఇప్పటివరకు సిద్ధమైన తల్లిదండ్రులు ఒక్కసారిగా ప్లాన్ చేంజ్ చేస్తున్నారు. ఓటు వేసేందుకు తప్పకుండా రావాలని సొంతూర్ల నుంచి 'మనవాళ్లు ఫోన్లు చేస్తున్నారని.. అక్కడికి వెళ్లకుంటే బాగుండదని, పోలింగ్ జరిగిన తర్వాత మీరు అడిగిన చోటకు వెళ్దామని' పిల్లలను బుజ్జగిస్తున్నారు. ఏపీ, తెలంగాణలో సార్వత్రిక ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలకు పోటీచేస్తున్న అభ్యర్థులు గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. పోలింగ్‌కు కేవలం వారం రోజులు మాత్రమే సమయం ఉండడంతో స్థానిక నాయకులు, కార్యకర్తలతో ముమ్మరంగా ప్రచారం చేయిస్తున్నారు. అలాగే హైదరాబాద్ నగరంలో ఉండే వలస ఓటర్లకు వారితో తరచూ ఫోన్లు చేయిస్తున్నారు. ఊరికి వచ్చి ఓటేయాలని, రానుపోనూ రవాణా ఖర్చులతోపాటు ఓటుకు కొంత ఇస్తామని వారితో హామీ ఇప్పిస్తున్నారు. దీంతో నగరంలో ఉండే దినసరి కూలీలు, ప్రైవేట్ ఉద్యోగులు ఓటింగ్ రోజున సొంతూర్లకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు.

ఏపీకి ఎక్కువ మంది


ఏపీలో జరుగుతున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నగరంలో ఉండే ఆయా ప్రాంతాలకు చెందిన ఓటర్లకు 20 రోజుల నుంచే స్థానిక నాయకులు ఫోన్లు చేస్తున్నారు. ఈసారి ఎన్నికలు కీలకంగా ఉన్నాయని, ఓటు వేసేందుకు తప్పకుండా రావాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దీంతో నగరంలోని ఏపీకి చెందిన ఓటర్లు ఈనెల 13న జరిగే పోలింగ్‌కు రెండు, మూడు రోజుల ముందే సొంతూర్లకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. రైళ్లు, బస్సుల్లో టికెట్ రిజర్వేషన్లు అందుబాటులో లేకపోవడంతో సొంత వాహనాల్లో బయలుదేరేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, ఏపీతోపాటు తెలంగాణలోని వివిధ జిల్లాలకు చెందిన ప్రజలు సైతం ఓటింగ్‌కు సొంతూళ్లకు వెళ్లేందుకు రెడీ అవుతున్నారు. ఓటు వేయడంతోపాటు వేసవి సెలవులను గడిపేందుకు ప్లాన్ చేసుకుంటున్నారు. మొత్తంగా ఓట్ల పండుగ.. కొంతమంది సమ్మర్ టూర్ ప్లాన్‌ను మార్చడం ఆసక్తికరంగా మారింది. గచ్చిబౌలిలో కిరాణం షాపు నడుపుకునే వెంకటేశ్వర్‌రావుకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. నిత్యం దుకాణంలో బిజీబిజీగా ఉండే ఆయన ఈ వేసవి సెలవుల్లో కుటుంబ సభ్యులతో కలిసి కులుమనాలీకి వెళ్లాలని భావించాడు. ఈ మేరకు టూర్ ప్యాకేజీకి సంబంధించిన వివరాలను పదిరోజుల క్రితం తెలుసుకున్నాడు. ఈనెల 15 నుంచి 22 వరకు యాత్రకు ప్లాన్ చేసుకున్నాడు. అయితే రెండు రోజుల క్రితం ఆయన సొంతూరు ఏపీలోని నెల్లూరు నుంచి కుటుంబ సభ్యులు, స్నేహితులు ఫోన్ చేశారు. 13న జరిగే ఓట్ల పండుగకు తప్పకుండా రావాలని కోరారు. దీంతో ఆయన కులుమనాలీ యాత్రను పక్కనపెట్టి స్వగ్రామానికి వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాడు.

కర్నూల్‌లోని డోన్‌కు చెందిన శ్రీనివాసరెడ్డి గ్రేటర్ పరిధిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటాడు. సొంతూరులో ఆయనతోపాటు భార్య, తల్లిదండ్రులకు కలిపి నాలుగు ఓట్లు ఉన్నాయి. అయితే హైదరాబాద్‌లో మండుతున్న ఎండల నుంచి కాస్త ఉపశమనం పొందేందుకు సిమ్లాకు వెళ్దామని పిల్లలు పట్టుబట్టడంతో ఆయన సరేనని ఒప్పుకున్నాడు. ఈ మేరకు రైలు రిజర్వేషన్ కోసం ఆన్‌లైన్‌లో వెతికితే జూన్ 2 వరకు వెయిటింగ్ లిస్టు చూపించింది. దీంతో ఆయన ఒక్కసారిగా టూర్ ప్లాన్‌ను మార్చాడు. ఏపీలో ఎన్నికలు జరుగుతున్నందున పదిరోజుల పాటు తన స్వగ్రామంతోపాటు కర్నూలులోని అత్తగారింటికి వెళ్తే పిల్లలకు రిలీఫ్ ఉంటుందని భావిస్తున్నాడు. ఇలా వెళ్లడం ద్వారా సొంతూరిలో ఓటు వేయడంతోపాటు కుటుంబసభ్యులను కలిసే అవకాశం ఉంటుందని చెబుతున్నాడు. ఈనెల 10న తన సొంత వాహనంలో డోన్‌కు బయలుదేరేందుకు సిద్ధమయ్యాడు.

# మరికొంత మంది వైసీపీ నుంచి టీడీపీలోకి

జయవాడ, మే 6: ఎన్నికలకు మరికొద్దిరోజులే ఉన్నప్పటికీ వైసీపీలో మాత్రం వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. సోమవారం ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా కేశినేని శివనాథ్(చిన్ని)ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో వైసీపీ నేతలు, కార్యకర్తలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు సమక్షంలో వైసీపీ అధికార ప్రతినిధి ఏలేశ్వరపు జగన్మోహన్ రావు టీడీపీలో చేరారు. ఆపై కేశినేని శివనాథ్‌ను జగన్మోహన్ రావు కలువగా.. ఆయనకు చిన్ని పసుపుకండువా కప్పి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేశినేని చిన్ని మాట్లాడుతూ.. వైసీపీ అధికార ప్రతినిధి ఏలేశ్వరపు జగన్మోహన్ రావు, నాగేంద్రలు టీడీపీలో చేరారన్నారు. చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలంతా బలంగా నమ్ముతున్నారని తెలిపారు. జగన్ నియంతృత్వ విధానాలతో అందరూ విసిగి పోయారని.. అందుకే వైసీపీలో ఉన్న నాయకులు, కార్యకర్తలు టీడీపీ బాట పడుతున్నారన్నారు. ముందు ముందు చాలా మంది ముఖ్య నేతలు టీడీపీలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కూటమి పార్టీలు అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అందరం కలిసి ఏపీని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. పిల్లల





భవిష్యత్తు కోసం ఎన్డీఏ కూటమి విజయం ఎంతో అవసరమన్నారు. ఈ ఐదు రోజులూ అందరూ కలిసి మెలిసి పని చేయాలని కోరారు. తప్పకుండా దేశంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నా రన్నారు. అమరావతి రాజధానిగా అభివృద్ధి చేసి చూపుతా మన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ఎన్డీఏ పాలన సాగుతుందని స్పష్టం చేశారు. ఈ ఐదు రోజులు ప్రజల్లో ఉంటూ... మనం చేసే మంచిని వివరించాలని నేతలకు కేశినేని చిన్ని పిలుపునిచ్చారు.

**అదే జగన్ నైజం: జగన్మోహన్ రావు**

కులాలు, మతాల ప్రాతిపదికన విడగొట్టడమే జగన్ నైజమని ఏలేశ్వరపు జగన్మోహన్ రావు మండిపడ్డారు. నోరు తెరిస్తే అన్నీ అబద్దాలు ప్రచారం చేస్తున్నారన్నారు. బ్రాహ్మణుల అభ్యున్నతికి ఎనిమిది వందల కోట్లు ఎక్కడ ఇచ్చారో చెప్పాలన్నారు. నిజంగా కేటాయిస్తే ఆ డబ్బు ఎక్కడకి వెళ్లిందో సజ్జల సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ ఐదేళ్ల పాలనలో బ్రాహ్మణులకు అన్యాయం జరిగిందన్నారు.

ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాలని... అప్పుడే అందరకీ మేలు జరుగుతుందని తెలిపారు. బ్రాహ్మణ సంఘాలు మొత్తం కూటమికే మద్దతు ఇస్తున్నాయని జగన్మోహన్‌రావు పేర్కొన్నారు.

# రేపు గుజరాత్‌లో ఓటు వేయనున్న ప్రధాని మోదీ

గుజరాత్, మే 6: ప్రధాని నరేంద్ర మోదీ... తన ఓటు హక్కును మంగళవారం వినియోగించుకోనున్నారు. అహ్మదాబాద్‌లోని నిషాన్ ఉన్నత పాఠశాలలో ఆయన తన ఓటు వేయనున్నారు. దేశవ్యాప్తంగా మూడో దశ పోలింగ్ రేపు జరగనుంది. అందులోభాగంగా గుజరాత్‌లోని 25 లోక్‌సభ స్థానాలకు రేపే పోలింగ్ జరుగుతుంది. మరోవైపు అహ్మదాబాద్ నగరంలోని ఆరు పాఠశాలలకు ఈ మెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో పాఠశాలలకు శెలవులు ప్రకటించి.. డాగ్ స్క్వాడ్‌తో అణువణువు గాలింపు చర్యలు చేపట్టారు. ఆ క్రమంలో ఇవి నకిలీవని తెలిసింది. అయినా రేపు ప్రధాని నరేంద్ర మోదీ అహ్మదాబాద్ నగరానికి వస్తుండడంతో.. భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇంకోవైపు గాంధీనగర్ నుంచి కేంద్రహోం శాఖ మంత్రి అమిత్ షా బరిలో దిగారు. ఆయన సైతం రేపు.. తన ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ మూడో దశలో మొత్తం 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని మొత్తం 95 లోక్‌సభ స్థానాలకు



పోలింగ్ జరగనుంది. ఈ దశలో మొత్తం 1,351 మంది అభ్యర్థులు బరిలో దిగారు. నరేంద్ర మోదీ.. వారణాసి లోక్‌సభ స్థానం నుంచి ముచ్చటగా మూడోసారి ఎంపీ అభ్యర్థిగా బరిలో దిగుతున్నారు. ఆ క్రమంలో మే 13న వారణాసిలో ప్రధాని.. తన నామినేషన్ వేయనున్నారు. అనంతరం వారణాసిలోని కాశీ విశ్వేశ్వరుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఆ తర్వాత వారణాసిలో రోడ్ షోలో ప్రధాని పాల్గొనున్నారు.

# ఏపీ నూతన డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా ..!!





ఏపీలో ఎన్నికల వేళ అధికారుల పై ఎన్నికల సంఘం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. పలువురు ఐపీఎస్ అధికారుల పైన చర్యలు తీసుకుంది. తాజాగా డీజీపీ కేవీ రాజేంద్రనాథ్ రెడ్డిపై బదిలీ వేటు పడింది. రాజేంద్రనాథ్ రెడ్డికి ఎటువంటి ఎన్నికల విధులూ అప్పగించవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ముగ్గురు డీజీ ర్యాంకు అధికారుల పేర్లు పంపాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఈసీ సూచించింది. ప్రభుత్వం పంపిన ప్రతిపాదనల్లో ఒకరైన హరీష్ కుమార్ గుప్తాను ఎన్నికల సంఘం నూతన డీజీపీగా నియమించింది. ఏపీ నూతన డీజీపీగా ప్రస్తుతం హోంశాఖ కార్యదర్శిగా ఉన్న హరీష్ కుమార్ గుప్తా నియమితులయ్యారు. కొత్త డీజీపీ పై కసరత్తు చేసిన తరువాత ఎన్నికల సంఘం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. తక్షణం విధుల్లో చేరాలని సూచించింది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాజేంద్రనాథ్ రెడ్డిని బదిలీ చేస్తూ సీఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వు లు జారీ చేశారు. తన తర్వాతి ర్యాంక్ అధికారికి బాధ్యతలు అప్పగించాలని రాజేంద్రనాథ్‌రెడ్డిని ఆదేశించారు. ఆదేశాలు అందే సమయానికి కార్యాలయంలో లేని రాజేంద్రనాథ్ రెడ్డి.. తన బాధ్యతల్ని శాంతి భద్రతల అదనపు డీజీ శంకబ్రత బాగ్చి కి అప్పగించారు. రాజేంద్రనాథ్ రెడ్డి 2022 ఫిబ్రవరి 17 నుంచి డీజీపీగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తుండగా వరుస ఫిర్యాదులతో ఈసీ బదిలీ వేటు వేసింది.

ఎన్నికల సంఘం సూచనల మేరకు ఏపీ ప్రభుత్వం నూతన డీజీపీ ఎంపిక కోసం ముగ్గురు పేర్లను ప్రతిపాదించింది. తిరుమలరావు, మాదిరెడ్డి ప్రతాప్, హరీష్ కుమార్ గుప్తా పేర్లు ఉన్నట్లు తెలిసింది. అయితే, వీరి సర్వీసు రికార్డును పరిశీలించిన ఎన్నికల సంఘం హరీష్ కుమార్ గుప్తాను నూతన డీజీపీగా ఖరారు చేసింది. తక్షణం విధుల్లో చేరాలని నిర్దేశించింది. మరో వారం రోజుల్లో ఏపీలో పోలింగ్ జరగనుంది.

# ఏపీలో మరో సీనియర్ ఐపీఎస్ పై ఈసీ వేటు..!


ఏపీలో ఐపీఎస్ అధికారులపై ఈసీ కొరడా ఝుళిపిస్తూనే ఉంది. ఓవైపు నిన్న రాష్ట్ర డీజీపీ కేవీ రాజేంద్రనాథ్ రెడ్డితో పాటు ఇద్దరు డీఎస్పీలపై బదిలీ వేటు వేసిన ఎన్నికల కమిషన్..ఇవాళ మరో కీలక అధికారిపై వేటు వేసింది. రాయలసీమ జిల్లాల్లో కీలకమైన బాధ్యతలు నిర్వహిస్తున్న సదరు ఐపీఎస్ అధికారిపై విపక్షాల ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకున్న ఈసీ.. ఈ బదిలీ వేటు వేసింది. దీంతో రాష్ట్రంలో మరో సీనియర్ ఐపీఎస్ అధికారి ఎన్నికల విధులకు దూరమయ్యారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో విపక్ష పార్టీలపై ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న అనంతపురం రేంజ్ డీఐజీ అమ్మిరెడ్డిపై ఈసీ ఇవాళ బదిలీ వేటు వేసింది. ఆయన్ను ఎన్నికల విధుల నుంచి తక్షణం తప్పుకోవాలని




ఆదేశించింది. ఈ మేరకు ప్రభుత్వం ఆయన్ను బదిలీ చేస్తూ ఉత్తర్వులు సిద్ధం చేస్తోంది. రాయలసీమ జిల్లాల్లో కీలకంగా ఉన్న అమ్మిరెడ్డిపై బదిలీ వేటు చర్చనీయాంశంగా మారుతోంది. అదే సమయంలో నిన్న అనంతపురం అర్బన్, రాయచోటి డీఎస్పీలను బదిలీ చేసిన ఈసీ.. వారి స్థానంలో ప్రతాప్ కుమార్, రామచంద్రరావును నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సీఈఓకు ఆదేశాలు పంపింది.


# పెళ్లింట విషాదం..

## కూతురు వివాహమైన కొన్ని గంటల్లోనే తండ్రి మృతి



మంచిర్యాల : బిడ్డ పెండ్లిచేసిన (సంతోషం ఆ తండ్రికి ఎంతో సేపు నిలువలేదు. కూతురి కాళ్ల పారాణి ఆరకముందే ఆ తండ్రి ఆయువు తీరింది. కూతురు వివాహమైన కొన్ని గంటల్లోనే తండ్రి గుండెపోటుతో మృతిచెందాడు. ఈ విషాదకర సంఘటన మంచిర్యాల జిల్లా చెన్నూర్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. చెన్నూర్ పట్టణంలోని మెయిన్ రోడ్‌లో ప్రిన్స్ కంగన్ హాల్-జనరల్ స్టోర్స్ నిర్వహిస్తున్న మహ్మద్ ఎజాజ్ ఆదివారం రాత్రి 8 గంటలకు తన పెద్ద కూతురు వివాహం జరిపించాడు. ఈ క్రమంలో సోమవారం తెల్లవారుజామున మూడు గంటలకు తన చాతిలో నొప్పి వస్తుందని ఫంక్షన్ హాల్ నుంచి ఇంటికి బయలుదేరాడు. అంతలోనే స్పృహ కోల్పోగా, వెంటనే దవాఖానకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. బంధుమిత్రులతో సందడిగా మారిన ఆ కుటుంబంలో ఒక్కసారిగా విషాదం నెలకొంది. ఎజాజ్ మరణంతో బంధువుల రోదనలు మిన్నంటాయి.

# నగరంలో హీట్ ఐలాండ్స్.. ఎక్కడంటే..!



15%ఎఎండకాలం ఎండలు తీవ్రంగా ఉంటాయి. కానీ ఈ సమ్మర్ మాత్రం మరింత మండిపోతోంది. సాధారణంగా తెలంగాణలో ఉత్తర జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. కానీ హైదరాబాద్ లో మాత్రం ఎప్పుడైన ఉష్ణోగ్రతలు కాస్త తక్కువగా ఉంటాయి. ఎందుకంటే హైదరాబాద్ తో పాటు చుట్టుపక్కల చెట్లు ఎక్కువగా ఉండేవి. అయితే ఇప్పుడు హైదరాబాద్ లో కూడా ఉష్ణోగ్రతలు పెరుగుతోన్నాయి. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో వేడి తీవ్రంగా ఉంటుంది. తాజాగా నగరంలో హీట్ ఐలాండ్స్ గుర్తించారు. హైదరాబాద్ అర్బన్ ల్యాబ్స్ అనే స్వచ్ఛంద సంస్థ చేసిన పరిశోధనలో సంచలన విషయాలు బయటకొచ్చాయి. వేడి తీవ్రత అంచనా వేస్తూ హీట్ ఐలాండ్స్ ను గుర్తించినట్లు పరిశోధకులు మేఘన, శబరినాథ్ తెలిపారు. మార్చిలో నమోదైన ఉష్ణోగ్రతల ఆధారంగా హీట్ ఐలాండ్స్ ను గుర్తించారు.

నగరంలో పటాన్ చెరు, బండ్లగూడ, గచ్చిబౌలి, మైలార్ దేవ్ పల్లి, బీఎన్ రెడ్డి నగర్, మన్సూరాబాద్, హయత్ నగర్ హీట్ ఐలాండ్స్ గా గుర్తించారు. ల్యాండ్ శాటిలైట్ వివరాల ఆధారంగా ఉష్ణోగ్రతలను లెక్కి గూగుల్ ఎర్త్ ఇంజిన్ ద్వారా వేడి ఎక్కువగా ఉన్న ప్రాంతాలను మార్క్ చేశారు. హీట్ ఐలాండ్స్ ప్రాంతాల్లో ఇతర ప్రాంతాల కంటే వేడి ఎక్కువగా ఉన్నట్లు తేల్చారు.

నగరంలో 43 నుంచి 44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతోంది. అయితే భూ ఉపరితలంపై రెండు, మీటర్ల ఎత్తులో 48 నుంచి 49 డిగ్రీల ఉష్ణోగ్రత ఉన్నట్లు సంస్థ పరిశోధనలో గుర్తించింది. చెట్లు నరికివేయడం, కాంక్రిట్ నిర్మాణాలు, వేడిని శోషించే వస్తువుల వల్ల ఇలా జరుగుతోందని సంస్థ పేర్కొంది. ఆదివారం హైదరాబాద్‌లో అత్యధికంగా ఖైరతాబాద్‌లో 43.8 డిగ్రీల సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది.




## రోజంతా ఒడుదొడుకుల్లో.. చివరికి ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు..రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొన్నాయి. ముఖ్యంగా ప్రభుత్వరంగ బ్యాంక్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. దీంతో సెన్సెక్స్ స్వల్పంగా లాభపడగా.. నిఫ్టీ స్వల్పంగా నష్టపోయి 22,400 స్థాయికి చేరింది.సెన్సెక్స్ ఉదయం 74,196.68 పాయింట్ల (క్రితం ముగింపు 73,878.15 పాయింట్లు) వద్ద లాభాల్లో ప్రారంభమైంది. తర్వాత ఓ మోస్తరు లాభాల్లో కొన సాగిన తర్వాత ఒడుదొడుకులు ఎదుర్కొన్నాయి.



ఇంట్రాడేలో సెన్సెక్స్ 73,786.29 – 74,359.69 మధ్య చలించింది.

# ఇండీజీన్ ఐపీఓ ప్రారంభం..

## రూ.1,842 కోట్ల సమీకరణ లక్ష్యం




ముంబయి: ఆరోగ్యసంరక్షణ రంగంలోని సంస్థలకు సాంకేతిక సేవలు అందించే ఇండీజీన్ లిమిటెడ్ ఐపీఓ సోమవారం ప్రారంభమైంది. రూ.1,842 కోట్లు సమీకరించేందుకు సిద్ధమైంది.
మే 8న పబ్లిక్ ఇష్యూ ముగియనుంది. ధరల శ్రేణి రూ.430–452గా నిర్ణయించింది. మదుపర్లు రూ.14,916తో కనీసం 33 షేర్లకు (ఒక లాట్) బిడ్లు దాఖలు చేయాలి.ఈ ఐపీఓలో (%×అుఎవస్త్రవఅవ ఖ్రూ%) రూ.760 కోట్ల విలువ చేసే కొత్త షేర్లను జారీ చేస్తున్నారు. మరో రూ.1,082 కోట్ల షేర్లను 'ఆఫర్ ఫర్ సేల్' కింద విక్రయిస్తున్నారు. పబ్లిక్ ఇష్యూలో 50 శాతం షేర్లను అర్హతగల సంస్థాగత మదుపర్లు 15 శాతం సంస్థాగతేతర మదుపర్లు 35 శాతం రిటైల్ ఇన్వెస్టర్లకు రిజర్వ్ చేశారు. ఈ కంపెనీ ఇప్పటికే యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.549 కోట్లు సమీకరించింది. రూ.452 ధర వద్ద 1.21 కోట్ల షేర్లను విక్రయించింది. ఈ ఐపీఓ ద్వారా సమీకరించిన నిధులను రుణ చెల్లింపులు, మూలధన అవసరాలు, గత కొనుగోళ్ల బకాయిలు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నట్లు కంపెనీ తెలిపింది.ఇండీజీన్‌ను 1998లో స్థాపించారు. ఈ కంపెనీ బయోఫార్మా, బయోటెక్, వైద్య పరికరాల తయారీ రంగంలోని సంస్థలకు టెక్ ఆధారిత సేవలు అందిస్తుంది. ఉత్పత్తుల అభివృద్ధి, వాటిని మార్కెట్‌లోకి విడుదల చేయడం, క్లినికల్ ట్రయల్స్, నియంత్రణాపరమైన అంశాలు, ఫిర్యాదులు, అమ్మకాల వంటి విభాగాల్లో కంపెనీలకు తోడ్పాటునందిస్తుంది. 2023 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆస్తుల విలువ రూ.2,203 కోట్లుగా ఉంది. ఆదాయం రూ.2,364 కోట్లు, పన్నేతర లాభం రూ.266 కోట్లుగా నమోదైంది.
ఐపీఓ వివరాలు సంక్షిప్తంగా..

ఐపీఓ తేదీలు: మే 6–8
ధరల శ్రేణి: రూ.430–452
షేరు ముఖ విలువ: రూ.2
కనీసం కొనాల్సిన షేర్ల సంఖ్య: 33 (ఒక లాట్)
కనీస పెట్టుబడి: రూ.14,916
అలాట్‌మెంట్ తేదీ: మే 9
రిఫండ్ తేదీ: మే 10
డీమ్యాట్ ఖాతాలకు షేర్ల బదిలీ: మే 10
లిస్టింగ్ తేదీ: మే 13

# లేని సీట్లు అమ్మి.. రూ.550 కోట్ల ఫైన్ కట్టి..

## ఓ విమానయాన సంస్థ నిర్వాకం!




సిడ్నీ: లాభాల కోసం అక్రమ విధానాలను అనుసరించిన ఆస్ట్రేలియా విమానయాన సంస్థ కాంటాస్ (%ఝుత్ఝం%) చివరకు మూల్యం చెల్లించుకుంది. 'ఘోస్ట్ ఫ్లైట్స్' పేరిట ప్రాచుర్యం పొందిన కుంభకోణంలో 66 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.550 కోట్లు) జరిమానా చెల్లించేందుకు సిద్ధమైంది.ముందుగానే రద్దయిన విమానాల్లోని టికెట్లను సైతం కాంటాస్‌విక్రయిస్తూ వచ్చింది. ఈ విషయాన్ని సంస్థ స్వయంగా అంగీకరించిందని ఆస్ట్రేలియా నియంత్రణా సంస్థ తెలిపింది. దీంతో 66 మిలియన్ డాలర్ల జరిమానాతో పాటు 86 వేల మంది ప్రయాణికులకు 13 మిలియన్ డాలర్ల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. లాభాల కక్కుర్తితో కంపెనీ చేసిన నిర్వాకం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని చీవాట్లు పెట్టింది. అనేక మంది వ్యాపారులు, పర్యటకులు రద్దు చేసిన విమానాల్లోని టికెట్లు బుక్ చేసుకొని నష్టపోయారని తెలిపింది."మూడు రోజుల ముందే రద్దయిన విమానాల టికెట్లను సైతం విక్రయించాం. మా కస్టమర్లకు నష్టం కలిగించాం. ప్రమాణాలను పాటించడంలో విఫలమయ్యాం. ప్రయాణికులకు సకాలంలో నోటిఫికేషన్లు పంపలేకపోయాం. దానికి క్షమాపణ చెబుతున్నాం" అంటూ కాంటాస్ సీఈఓ వనెస్సా హడ్సన్ తమ తప్పును అంగీకరించారు.దాదాపు 103 ఏళ్ల చరిత్ర ఉన్న సంస్థ ఈ తరహా అనైతిక విధానాలను అవలంబించడంపై ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
టికెట్ల ధరలు పెంచడం, సేవల నాణ్యతలో లోపాలు, కరోనా సమయంలో 1,700 మంది సిబ్బంది తొలగింపు వంటి అంశాల్లోనూ ఈ సంస్థ తీవ్ర విమర్శలు ఎదుర్కొంది. గత ఏడాది ఈ కంపెనీ 1.1 బిలియన్ డాలర్ల లాభాన్ని నమోదు చేసింది.



# హైదరాబాద్ 'ప్లేఆఫ్స్' ఛాన్స్‌కు ముంబయి ఎసరు పెడుతుందా ?

: ఐపీఎల్ 17వ సీజన్‌లో వాంఖడే వేదికగా ముంబయి – హైదరాబాద్ జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. ముంబయికి ఈ మ్యాచ్ ఫలితంతో ప్రయోజనం లేదు.మరోవైపు ఈ మ్యాచ్‌లో ఓడితే హైదరాబాద్ ప్లేఆఫ్స్ అవకాశాలు సన్నగిల్లుతాయి.
ఐపీఎల్‌లో రెండో అత్యధిక స్కోరు 277/3 ముంబయిపై హైదరాబాద్ చేసినదే. సన్‌రైజర్స్ త్రయం అభిషేక్, ట్రావిస్ హెడ్, క్లాసెన్ దూకుడుకు ముంబయి బౌలర్లు బలైన సంగతి తెలిసిందే.
ముంబయి – హైదరాబాద్ జట్లు 22 మ్యాచుల్లో తలపడ్డాయి. ముంబయి 12, సన్‌రైజర్స్ 10 మ్యాచుల్లో గెలిచాయి.
వాంఖడేలో మాత్రం ముంబయిదే ఆధిపత్యం.
వాంఖడే పిచ్ బ్యాటర్లకు పెద్దగా సహకారం లభించదు. అయితే, గత మ్యాచ్ ఫలితాన్ని చూస్తే తొలుత బ్యాటింగ్ చేసిన జట్టే విజయం సాధించింది. 170 పరుగుల టార్గెట్‌ను కూడా ముంబయి ఛేదించలేకపోయింది. అత్యధిక పరుగులు చేసిన జాబితాలో హైదరాబాద్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ (396) తొమ్మిదో స్థానంలో ఉన్నాడు. హెన్రిచ్ క్లాసెన్ (337) 15వ స్థానంలో ఉన్నాడు. ముంబయి నుంచి ఒక్క బ్యాటర్ కూడా టాప్ -15లో లేకపోవడం గమనార్హం.



# కుర్రాళ్లు ఇంకా నేర్చుకోవాలి..


కోల్‌కతా చేతిలో ఘోర ఓటమితో లఖ్‌నవూ ప్లేఆఫ్స్ రేసులో కాస్త వెనుకబడింది. భారీ లక్ష్య ఛేదనలో విఫలమైన లఖ్‌నవూ 98 పరుగుల తేడాతో పరాజయంపాలైంది.తొలుత బ్యాటింగ్ చేసిన 235/6 స్కోరు సాధించగా.. లఖ్‌నవూ 137 పరుగులకే ఆలౌటైంది. బ్యాటింగ్, బౌలింగ్‌లో విఫలం కావడంపై కెప్టెన్ కేఎల్ రాహుల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. యువ పేసర్లు యుధ్వీర్ సింగ్, యశ్ ఠాకూర్, మోసిన్ ఖాన్ 8 ఓవర్లు వేసి 98 పరుగులు ఇచ్చారు. అనుభవ లేమి కారణంగా హిట్టర్లను ఎదుర్కోవడంలో విఫలమైనట్లు రాహుల్ పేర్కొన్నాడు.'రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ ఇంకా ఈజీగా ఉంటుంది. భారీ లక్ష్యాలను ఛేదించేటప్పుడు హిట్టింగ్ చేయాల్సిందే.
ఒక్కోసారి వికెట్లు పడినా ఆగకూడదు. అయితే, మేం ఈ మ్యాచ్‌లో ఘోర ప్రదర్శన చేశామని అనుకుంటున్నా. ఇటు బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ విఫలమయ్యాం. సునీల్ నరైన్, ఫిల్ సాల్ట్ పవర్‌ప్లేలో దూకుడుగా ఆడారు.

# ఐపీఎల్ 2024: 'నో డౌట్..

## ఈ సీజన్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అతడే: గ్రేమ్ స్మిత్

ఐపీఎల్ 2024లో కోల్‌కతా ఆటగాడు సునీల్ నరైన్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొడుతున్నాడు. పేరుకు స్పిన్నరైనా స్టార్ బ్యాటర్‌లా సిక్స్‌లు, ఫోర్లు బాదుతూ ప్రత్యర్థి జట్ల బౌలర్లకు ముచ్చెమటలు పట్టిస్తున్నాడు.

ఓపెనర్‌గా బరిలోకి దిగుతున్న అతడు ఆరంభం నుంచే దూకుడుగా ఆడుతూ కోల్‌కతా భారీ స్కోర్లు చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నాడు. ఈ సీజన్‌లో ఇప్పటికే ఓ సెంచరీ బాదిన అతడు.. లఖ్‌నవూతో జరిగిన మ్యాచ్‌లో(81బీ 39 బంతుల్లో 6 ఫోర్లు, 7 సిక్స్‌లు) రెచ్చిపోయాడు. ఈనేపథ్యంలో నరైన్‌పై దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ గ్రేమ్‌స్మిత్ ప్రశంసలు కురిపించాడు. అతడు క్రీజులో కుదురుకుంటే ప్రమాదకరంగా మారతాడని పేర్కొన్నాడు.
"ఈ మ్యాచ్‌లో సునీల్ నరైన్‌ను కట్టడి చేయడానికి లఖ్‌నవూ ఏదైనా ప్లాన్‌తో వచ్చిందో, లేదో తెలియదు. అతడికి బౌలింగ్ చేస్తున్నప్పుడు మాత్రం ప్లాన్‌తో వచ్చినట్టు కనిపించలేదు. కోల్‌కతా బౌలర్లు ఎలా బౌలింగ్ చేసినా నరైన్ మైదానం నలువైపులా భారీ షాట్లతో చెలరేగాడు. అతడు ఒక్కసారి ఊపందుకొని క్రీజులో కుదురుకున్నాడంటే చాలా ప్రమాదకరంగా మారతాడు. నరైన్ ఈ సీజన్‌లో మంచి ప్రదర్శనలు చేస్తూ చాలా ఆత్మవిశ్వాసాన్ని పొందుతున్నాడు. నా అభిప్రాయం ప్రకారం ఇప్పటివరకైతే ఈ సీజన్‌లో సునీల్ నరైన్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్. అందులో ఎలాంటి సందేహం లేదు" అని గ్రేమ్ స్మిత్ వివరించాడు.



ఇదివరకు టాప్ ఆర్డర్ పవర్ హిట్టర్‌గా ఉన్న నరైన్ ఇప్పుడు పూర్తిస్థాయి బ్యాటర్‌గా మారాడని ఆసీస్ మాజీ పేసర్ బ్రెట్ లీ అన్నాడు. నరైన్ ఈ ఐపీఎల్ సీజన్‌లో 11 మ్యాచ్‌లు ఆడి 183.67 స్ట్రైక్‌రేట్‌తో 461 పరుగులు చేశాడు. అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో మూడో స్థానంలో ఉన్నాడు. కోల్‌కతా ప్లే ఆఫ్స్‌కు చేరడం దాదాపు ఖాయమైంది. ప్లే ఆఫ్స్ మ్యాచ్‌ల్లో నరైన్ ఇదే దూకుడు కొనసాగిస్తే అతడు టోర్నీలో టాప్ స్కోరర్‌గా నిలిచినా ఆశ్చర్యపోనక్కర్లేదు.

# సమంత ఫొటోపై చర్చ.. ఆగ్రహం వ్యక్తం చేస్తోన్న అభిమానులు



హీరోయిన్ సమంత ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ అప్‌డేట్స్ పంచుకుంటుంటారు. తాజాగా ఆమె షేర్ చేసిన ఫొటోపై నెట్టింట రకరకాలుగా ప్రచారం జరుగుతోంది. మరోవైపు దీనిపై ఆమె ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మయోసైటిస్‌కు చికిత్స తీసుకుంటున్నట్లు తెలుపుతూ సమంత తన ఇన్‌స్టా స్టోరీలో ఒక ఫొటో షేర్ చేశారు. 'వైద్యాన్ని కొనసాగిస్తూ కోలుకోవడానికి ప్రత్యామ్నాయాలు వెతుకుతున్నా' అనే క్యాప్షన్ పెట్టారు. అయితే ఈ ఫొటోతో పాటు సమంత మరొకటి కూడా షేర్ చేసి డిలీట్ చేశారని. ఒక ఫేక్ ఫొటో సోషల్ మీడియాలో షేర్ అవుతోంది. అందులో ఆమె హాఫ్‌న్యూడ్‌గా ఉండడంతో ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలు సమంత అలాంటి ఫొటో షేర్ చేయలేదని.. కావాలనే ఫేక్ ఫొటో క్రియేట్ చేసి దుష్ప్రచారం చేస్తున్నారని ఫైర్ అవుతున్నారు. ఈ నేపథ్యంలో సమంత ఇన్‌స్టాలో పెట్టిన కొటేషన్ కూడా ఆసక్తికరంగా మారింది. "మిమ్మల్ని మీరు సమర్థించుకోవడం లేదా నిరూపించుకోవాల్సిన అవసరం లేకుండా జీవించగలగడమే నిజమైన విజయం" అనే కొటేషన్‌ను పంచుకున్నారు. దీంతో సామ్ దీన్ని ఆ ప్రచారానికి ఫుల్‌స్టాప్ పెట్టడం కోసమే షేర్ చేసినట్లు తెలుస్తోంది.

# 'దేవర' ఎన్టీఆర్‌కు ప్రత్యేక చిత్రంగా నిలుస్తుంది

**కొరటాల శివ**



కొరటాల శివ దర్శకత్వంతో ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కుతోన్న యాక్షన్ డ్రామా 'దేవర' 'ఆర్ఆర్ఆర్' తర్వాత తారక్ నటిస్తోన్న సినిమా కావడంతో దీనిపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల ఆయన దీని గురించి మాట్లాడుతూ.. అభిమానులంతా కాలర్‌ఎగరేసుకునేలాంటి సినిమా అని చెప్పడంతో ఆ అంచనాలు రెట్టింపయ్యాయి. తాజాగా దర్శకుడు చేసిన కామెంట్స్ ఫ్యాన్స్‌లో జోష్ పెంచుతున్నాయి.

ఓ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇంటర్వ్యూలో పాల్గొన్న కొరటాల శివ 'దేవర' గురించి మాట్లాడుతూ.. 'ఇటీవల తారక్ కూడా దీని గురించి మాట్లాడాడు. ఎన్టీఆర్‌కు, ఆయన అభిమానులకు ఈ సినిమా కచ్చితంగా ప్రత్యేకంగా నిలుస్తుంది. ప్రస్తుతానికి ఇంతకు మించి చెప్పలేను. త్వరలోనే అప్‌డేట్స్ వస్తాయి' అన్నారు. దీంతో ఎన్టీఆర్ పుట్టినరోజు (మే20) సందర్భంగా దీని నుంచి అప్‌డేట్ వచ్చే అవకాశముందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. సముద్రతీరం నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామా ఇది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతోంది. ఈ చిత్రంతో జాన్వీ తెలుగు తెరకు పరిచయమవుతుండగా, సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. కీలక పాత్రలో శ్రీకాంత్ కనిపించనున్నారు. తొలుత ఈ మూవీ మొదటి భాగాన్ని ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని భావించారు. అయితే కొన్ని కారణాల వల్ల దీని విడుదలను అక్టోబర్ 10కి వాయిదా వేశారు.

# లగ్గం చిత్రీకరణ పూర్తి / టాకీపార్ట్ పూర్తిచేసుకున్న లగ్గం





"ఇల్లు కట్టి చూడు పెళ్ళి చేసి చూడు" అన్నారు పెద్దలు "ఇల్లు ఈఎమ్ఐ లో కొనుక్కొవచ్చు ముందు పెళ్ళి చేద్దాంరండి" అంటున్నారు దర్శకుడు రమేష్ చెప్పాల. సుభిషి ఎంటర్టైన్మెంట్స్ నిర్మాణంలో జనవరిలో లగ్గం మూవీని మొదలుపెట్టి శరవేగంగా నిన్నటితో లగ్గం టాకీ పార్ట్ పూర్తి అయ్యింది. "మన తెలుగు కల్చర్ తో జరిగే పెళ్ళిలలో ఉండే మజా, మర్యాదలు, ఆట, పాటలు ప్రతి ఒక్కరికీ వాళ్ళ లగ్గమో, బంధువుల లగ్గమో గుర్తొచ్చేలాచేస్తుందని" ప్రొడ్యూసర్ వేణుగోపాల్ రెడ్డి గారు అన్నారు. "లగ్గం చిత్రంలో అంతర్లీనంగా మనసుకు హత్తుకునే భావోద్వేగాలు నిండి ఉన్నాయని, ఇది చక్కటి ప్రేమ కథ చిత్రమని" రాజేంద్ర ప్రసాద్ గారు అన్నారు. ఎల్.బి. శ్రీరామ్,రోహిణి, రఘు బాబు గార్ల నటన సినిమా చూసే ప్రేక్షకులనికట్టి పడేస్తుందని తన స్టైల్ ఆఫ్ మేకింగ్, స్క్రీన్ ప్లే ప్రజంటేషన్ ఇందులో చూడబోతున్నారనిదర్శకుడు రమేశ్ చెప్పాల కాన్ఫిడెంట్గా చెప్పారు. పెళ్ళి, షాదీ, లగ్గం, వివాహం ఎలా పిలిచినా జంట ఒకటవ్వడమే!!! ఒక్కో ప్రాంతంలో ఒక్కోక్క ఆచారం... ఈ లగ్గం సినిమా అన్ని వర్గాలను అలరిస్తుంది. తెలుగు సాంప్రదాయం, తెలుగుదనం ఉట్టిపడేలా దర్శకుడు రమేష్ చెప్పాల లగ్గం సినిమాను చిత్రీకరించారు. చరణ్ అర్జున్ ఈ సినిమా కోసం అద్భుతమైన బాణీలను సమకూర్చారు, బేబీ సినిమా కెమెరామెన్ బాల్ రెడ్డి సినిమాటోగ్రఫి లగ్గం సినిమాకు అదనపు ఆకర్షణ కానుంది.

నటీనటులు:సాయి రోనక్, ప్రగ్యా నగ్రా రాజేంద్రప్రసాద్,రోహిణి,సప్తగిరి, ఎల్బి.శ్రీరామ్,రఘుబాబు, కృష్ణుడు, రచ్చ రవి, కనకవ్వ, వడ్లమని శ్రీనివాస్, కావేరి, చమ్మక్ చ%శీ%ద్ర, చిత్రం శ్రీను, లక్ష్మణ్ మీసాల, సంధ్య గంధం, టి. సుగుణ ,ప్రభావతి. కంచరపాలెం రాజు, వివా రెడ్డి,ప్రభాస్ శ్రీను, సదన్న, రవి వర్మ, కిరీటి, రవి ప్రకాష్, బాషా, విజయ లక్ష్మి, తదితరులు.

# సందేశాత్మకంగా సాగే "ద స్కూల్ చిత్రం ప్రారంభం




యల్‌యన్. క్రియేషన్స్ పతాకంపై శివ రెమిడాల నిర్మాతగా, ప్రిన్స్ నవీద్ ఖాన్‌మరియు కుమారి స్నేహ శర్మ తారాగణం. 'ద స్కూలొ. ఉపశీర్షిక (ప్లేస్ ఆఫ్ లర్నింగ్)తోప్రారంభోత్సవ కార్యక్రమం ఫిల్మ్ చాంబర్‌లో దిగ్విజయంగా జరిగింది. ముఖ్య అతిథులు గావచ్చిన ప్రముఖ నటులు కృష్ణ భగవాన్ మాట్లాడు తూ... ఈ చిత్రం తన గత చిత్రాలను గుర్తు చేస్తుందని ఈ చిత్రం తనకెంతో ప్రత్యేక చిత్రమవుతుందని దర్శకులు వాల్మీకీ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. మరో అతిథిగా వచ్చిన సీనియర్ నటులు రాజా రవీంద్ర గారు మాట్లాడుతూ... ఎన్నోభారీ విజయాలను అందించిన దిగ్గజ నిర్మాత శ్రీ రమేష్ పుష్పాల గారు, దర్శకులు వాల్మీకితో తన ప్రయాణాన్ని గుర్తు చే స ు క ు ం ట ూ న్ృ త జ నా వ్యా క త ని కొనియాడారు. టి.ఎఫ్.సి.సి. ఇ.సి. మెంబర్ శ్రీమతి పద్మిని నాగులపల్లి గారు కెమెరా స్విచాన్ చేసి, ఈ చిత్ర యూనిట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖ బాలీవుడ్ మోడల్ ఈ చిత్ర కథా నాయకుడు మరియు మూలకథని అందించినప్రిన్స్ నవీద్ ఖాన్ మాట్లాడుతూ.. సమాజంలో జరిగే సహజ సంఘటనలకు అద్దం పట్టేలాతీర్చిదిద్దే దర్శకులు వాల్మీకీ మంచి విజయాన్ని అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. దిగ్గజ రియల్ ఎస్టేట్ అనుబంధ సంస్థ ఎల్.యన్. క్రియేషన్స్ అధినేత ఈ చిత్ర నిర్మాత శ్రీ శివ రెమిడాల గారు రాజీలేని నిర్మాణ వ్యయంతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తారని ధీమా వ్యక్తంచేశారు. ఈ వ్యయము, ఈ నమ్మకము వృధా అవ్వదని చిత్ర నిర్మాత ప్రేక్షకులకి దృఢసంకల్పంతో తెలియజేశార ు. నటీనటులు : నవీద్ ఖాన్, స్నేహ శర్మ, ఇంద్రజ, కృష్ణ భగవాన్, రాజా రవీంద్ర, వివా రెడ్డి, జబర్దస్త్ కార్తీక్, మల్లిక్ రాజ్, నాగేంద్ర నాయక్ రాథోడ్ తదితరులు నటిస్తున్నారు. టెక్నీషియన్స్ : పి.ఆర్.ఒ. : బాబు నాయక్, స్టోరీ : ప్రిన్స్ నవీద్ ఖాన్, డైలాగ్స్ : వాల్మీకి,అమర్, కెమెరా : విజయ్ ఠాగూర్, ఎడిటింగ్ బీ నందమూరి హరి, మేకప్ : శంకర్, కాస్ట్యూమ్ : ఏడుకొండలు, నిర్మాత : శివ రెమిడాల, సంగీతం, స్క్రీన్ ప్లే, దర్శకత్వం : వాల్మీకి.

# సోనాక్షితో ఇంటిమేట్ సీన్స్.. అందుకే సిగ్గుపడ్డాను: 'హిరామండీ' నటుడు

ప్రముఖ దర్శకుడు సంజయ్‌లీలా భన్సాలీ తెరకెక్కించిన తొలి వెబ్‌సిరీస్ 'హీరామండి'. నెట్‌ఫ్లిక్స్ వేదికగా తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సిరీస్ ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది.



ఇందులో సోనాక్షితో ఇంటిమేట్ సన్నివేశం గురించి నటుడు ఇంద్రేష్ మాలిక్ మాట్లాడారు.

'సోనాక్షికి, నాకు మధ్య కొన్ని ఇంటిమేట్ సీన్స్ ఉన్నాయి. వాటి చిత్రీకరణ సమయంలో ఆమె తల్లి కూడా సెట్‌లో ఉన్నారు. దీంతో నాకు సిగ్గుగా అనిపించింది. అప్పుడు సోనాక్షి నాతో మాట్లాడి రిలాక్స్‌గా ఉండమని కోరారు. సిరీస్‌కు ఇలాంటి సన్నివేశాలు అవసరమని ఆమె తల్లి ముందే నాతో చర్చించారు' అని చెప్పారు. అలాగే దర్శకుడి గురించి ఇంద్రేష్ మాట్లాడుతూ.. 'భన్సాలీ ప్రతీ సన్నివేశాన్ని పర్‌ఫెక్ట్‌గా చిత్రీకరిస్తారు. షూటింగ్‌కు గంట ముందే నటీనటులతో చర్చిస్తారు. అందుకే ఎక్కువ రీటేక్‌లు అవసరం ఉండేవి కాదు. ఇందులో నా పాత్ర ఎన్నో భావోద్వేగాలతో ముడిపడి ఉంది. దానికి మంచి స్పందన వచ్చినందుకు ఆనందిస్తున్నా. ఇందులో కొన్ని సన్నివేశాలు చిత్రీకరించేటప్పుడు నాకు తెలియకుండానే భయపడ్డాను. భన్సాలీ వాటి గురించి వివరంగా చెప్పి ధైర్యాన్నిచ్చారు' అని ప్రశంసించారు.